ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

జనవరి 27, 2008

ENTERED
Entered
కథా నిలయం
54917
శ్రీకాకుళం



బీడు జీవితాల 'ఆనందవనం'

హ్యాపీ బర్త్‌డే

(27.1.2008 నుంచి 2.2.2008 వరకు)

టి. హర్షవర్ధన్
5సం॥, జనవరి-27
గీత-నందు
సాలగ్రామపురం-విశాఖపట్నం

ఈషిత(ఖుషి)
1సం॥, జనవరి-27
శైలజ-అజయ్
అనంతపురం

థియోడర్ హెరాల్ట్
జనవరి-27
లీలామనోహరి-హెరాల్ట్‌బాబు
ఏలూరు

తరుణ్
ఫిబ్రవరి-1
రుషికళ-పవన్‌కుమార్
బాలాపూర్-హైదరాబాద్

జిలాని-అజ్జు
జనవరి-28
అహమ్మదున్నీసా-మహమ్మద్ వల్లి
రాజమండ్రి-తూ॥గో॥

వై. అన్వేష్‌బాబు
9సం॥, జనవరి-1999
భాగ్యలక్ష్మి-అజయ్
పాలకొల్లు-ప॥గో॥

వై. మంజూష
9సం॥, జనవరి-1999
భాగ్యలక్ష్మి-అజయ్
పాలకొల్లు-ప॥గో॥

టి. అక్షయగౌడ్
2సం॥, ఫిబ్రవరి-2
కవిత-రామూగౌడ్
లింగారెడ్డిగూడెం-నల్లగొండ

లక్కిరెడ్డి
1సం॥, జనవరి-2007
పద్మ-ముత్యంరెడ్డి
పొన్కల్-ఆదిలాబాద్

ఎం. సాయి అక్షయ్
1సం॥, జనవరి-2006
ఇందిరాప్రియదర్శిని-పాండురంగారావు
పోలవరం-ప॥గో॥

కథా నిలయం ★ ★ శ్రీకాకుళం

మన అతిథి

పేరు : కాట్రగడ్డ అను...
స్వస్థలం : తెనాలి
పుట్టిన తేది : 27.11.1959
విద్య : ఎంబిబిఎస్, డిజిఓ, ఎంఆర్‌సిఓజి, ఎఫ్ఆర్‌సిఓజి
వృత్తి : ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్
బలం : కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు
బలహీనత : ఎదుటి వారిలో దు:ఖాన్ని చూడలేకపోవడం
మరచిపోలేని సంఘటన : రాష్ట్రంలో తొలిసారిగా ఐవిఎఫ్ పద్ధతిలో బిడ్డను సృష్టించడంలో ప్రధాన భూమిక వహించడం. కడుపులో ఉన్నప్పుడు బిడ్డ గుండె కొట్టుకోవడాన్ని స్కానింగ్‌లో చూడడం.
ఆదర్శప్రాయులు : తల్లిదండ్రులు, ప్రొఫెసర్లు, టీచర్లు
అలవాట్లు : వీలైతే మ్యూజిక్ వినడం
తీరని కోరిక : కుటుంబ సభ్యులతో ఎక్కువసేపు గడపలేకపోవడం
స్ఫూర్తి దాత : నాన్నగారు

భ్రూణ హత్య హేయమైన చర్య

అన్ని దేశాల సంస్కృతి, సంప్రదాయాలూ మంచివే. మన దేశ సంస్కృతీసంప్రదాయాలు కూడా ముఖ్యమైనవే. ఇతర దేశాల సంస్కృతిలోని మంచి పద్ధతులను మనం అనుకరించాలి. అభివృద్ధి చెందిన దేశాల వారు పాటించే క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధత, కష్టపడేతత్వం వంటివి మనం నేర్చుకోవాలి. మంచి సంస్కృతి, సంప్రదాయాలున్న భారతదేశంలో పుట్టినందుకు గర్వపడుతున్నాను. మితిమీరిన ఆత్మవిశ్వాసం, స్వార్థం వల్ల నైతిక విలువలు పతనమవుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని యువత మన దేశంలో ఉంది. ఇది ఎంతో శక్తివంతమైంది కూడా. యువతీ యువకులకు సరైన దిశానిర్దేశనం చేస్తే దేశాన్ని అభివృద్ధి చేస్తారు. అబ్బాయి, అమ్మాయిలో ఎలాంటి తేడా లేదు. అమ్మాయి అని తెలిసిన వెంటనే భ్రూణ హత్య చేయడం హేయమైన చర్య. దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి. భ్రూణ హత్యలు ఇలాగే కొనసాగితే సెక్స్ నిష్పత్తి తగ్గుతుంది. ఇది ఎప్పుడూ సమతుల్యంగా ఉండాలి. ఇది అసమతుల్యంగా మారితే పెనుముప్పు కలిగే అవకాశముంది. సంతానం లేకపోవడం జబ్బు కాదు. దీనికి వివిధ కారణాలుండొచ్చు. దీని గురించి చీదరించుకోవాల్సిన అవసరం లేదు. సూటిపోటి మాటలతో వేధించకుండా వారికి మనోధైర్యం ఇవ్వాలి. సమయాన్ని చీదరించుకోవడానికి వెచ్చించకుండా మంచి పనులకు ఉపయోగించాలి. మగ పిల్లలు, ఆడ పిల్లలు ఇద్దరూ సమానమే. పెద్దయ్యాక మగబిడ్డ తమకు ఆధారంగా ఉంటాడేమోనని చాలా మంది వీరికి ప్రాధాన్యత ఇస్తుంటారు. అయితే సహాయపడే, కష్టపడే గుణం ఆడపిల్లలకే ఎక్కువగా ఉంటుంది.

Anuradha

ఈ సంచికలో....

టపా ... 2
ఆరోగ్యం ... 3
రుచి 5
సీరియల్ ... 8
సినిమా కబుర్లు ... 10
నవ్వుల్ పువ్వుల్ ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14

ఇంకా...

మంచిపుస్తకం ...6
రాష్ట్ర ఆవిర్భావం రాజకీయ నేపథ్యం



విజ్ఞాన వీచిక... 4
అభివృద్ధి - అంధత్వం

లాహిరి లాహిరిలో ... 20
సలహాలు ... 22
మనసా... తెలుసా... ... 23
కొత్త పుస్తకాలు ... 24

కథ ... 18
దండోరా!

సంతోషం

ఎవర్‌గ్రీన్ స్టార్ అక్కినేని నాగేశ్వరరావు ఆలనాటి జ్ఞాపకాలను ఆదివారం అనుబంధంలో తెలియ జేసినందుకు మీకు ధన్యవాదాలు. అక్కినేని పురస్కారాలు అందు కుంటున్న వారందరికి మా అభినందనలు. అక్కినేని మళ్లీ కాలేజీ స్టూడెంట్‌లాగా చిత్రాలు చేయాలనీ అలాగే సీతారామయ్యగారిలా ఉండా లనీ కుటుంబ సభ్యులందరం కోరు కుంటున్నాం.

అనుపోజు సత్యనాగరాజు, రాజీవ్ నగర్ కాలనీ, విజయనగరం.

ప్రశంసనీయం

కొత్త సంవత్సరం తొలి సంచిక 'స్నేహ'లో అట్టమీది కథగా "భూగర్భ రైళ్ళు.." గురించి అనేక కొత్త సంగతులు తెలిపారు. "పిట్ట కొంచెం కూత ఘనం"లో ఆ చిచ్చర పిడుగు సాహస దృశ్యాలు చక్కగా ఉన్నాయి. తెలుసుకుందామా..! లో "విశాఖ మహా బౌద్ధ స్థావరం" గురించి సంపూర్ణ సమాచారం తెలుసుకున్నాం. విజ్ఞాన వీచికలో ప్రస్తుతించిన అంశం ద్వారా "నానో టెక్నాలజీ" విశిష్టత తేటతెల్ల మౌతోంది. సంచికలో పూర్తి నిడివి పేజీతో పాటు కార్టూన్లకు సముచిత స్థానం ఇవ్వటం ప్రశంసనీయం. "మనసా తెలుసా?" ద్వారా చక్కని సూచనలు ఇస్తూ, అవసరమైన వారికి సైకాలజిస్ట్, సైకియాట్రిస్ట్‌లను కలువమని మార్గ నిర్దేశం చేయడం ఎంతో ఉపయుక్తమనే చెప్పవచ్చు. అభ్యుదయ సాహిత్యం ఆవశ్యకత పెరిగిందని చెబుతున్న ముప్వల పెరుమాళ్ళగారిని పత్రికాముఖంగా కలుసుకోగలగడం ఎంతో ఆనం దంగా ఉంది. "కమలమ్మ గారికి క్షమాపణలు" కథ బావుంది.

నేమాన సుభాష్ చంద్రబోస్, ఇలిసిపురం.

కళ్లకు కట్టిన కథ

'నివాళి' కథలో గిరిజ నులు అనుభవిస్తున్న బాధలు, రోగాల వలన కలుగుతున్న మరణాలను... ఉద్యమకారుల పాత్ర ను రచయిత కళ్లకు కట్టినట్లు తెలియచేశాడు. ఉద్యమకారులు, ప్రజలకోసం చనిపోయినప్పుడు వారి ఆశయాల కొనసాగింపే వారికి మనమిచ్చే నిజమైన నివాళి. మట్టి మనిషి కవిత బాగుంది. సంక్రాంతికి అద్దం పట్టింది. అందులోని ప్రతి పదం గత కాలం నాటి పల్లెటూరి జీవితాన్ని జ్ఞప్తికి తెచ్చింది. కాని నేటి రైతుల జీవితాలు వేరు, కష్టాల కొలిమిలో సమిధలుగా ఉన్నారు.

టి. శ్రీరామమూర్తి, గాజువాక విశాఖ.

అతిథి మాట అక్షర సత్యం

13-1-08 నాటి స్నేహ సంచికలో అట్టమీదికథగా అందించిన పల్లెజీవుల పల్లవి సంక్రాంతి చదివాం. ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. సంక్రాంతి-ఖగోళశాస్త్రం- పంచాంగం మధ్య గల సంబంధాన్ని ప్రస్తుతిస్తూ చక్కగా తెలియజేశారు. డిసెంబర్ 22న సూర్యుడు ధనురాశిలో ప్రవేశించ డంతో ఉత్తరాయణం ప్రారంభ మౌతుందని అప్పటి నుంచి జూన్ 22 వరకూ కొనసాగుతుందని తెలుసుకున్నాం. చూద్దామా శీర్షికలో అరుదైన పక్షులను సంరక్షించే రోళ్లపాడు అభయారణ్యం ఉందని... దీని ద్వారా బట్టమేక పక్షి, హరియర్స్, కృష్ణజింక వంటివి సంరక్షింప బడ్తున్నాయని గ్రహిం చాం. తమాషా తరువు లన్నిటినీ ఒకే చోట చేర్చి రంగుల ఫొటోల ద్వారా ఎన్నో విచిత్రమైన వింతైన ఆకృతులను మాకు పరిచయం చేయడం బావుంది. అశేష పాఠకులను విశేషంగా ఆకర్షించే కవిత్వమ్ శీర్షికను ప్రవేశపెట్టి మట్టిమనిషి కవిత అందించినందుకు కృతజ్ఞ తలు. ఈవారం మన అతిథి పుట్టగుంట సూర్యప్రకాశరావు అన్నట్టు టీవీల రాకతో ప్రస్తుత పరిస్థితుల్లో, పఠనాసక్తి తగ్గిందన్నది మాత్రం చేదు నిజమే. ఆరోగ్యంలో ఫాటి లివర్ అంటే ఏంటో వివరంగా తెలుసుకున్నాం.

ఎన్.ఎస్.సి.బి, శ్రీకాకుళం టౌన్.

ఆనందింపచేసిన కవర్

సంక్రాంతి ముగ్గులు, వంటకాలు, మానవులు, జంతువులు, ప్రకృతి అనుబంధం తెలియజేసేదే సంక్రాంతి. పల్లె జీవుల జీవన విధానాన్ని తెలియజేసే, పచ్చిక బైళ్ళు పిచ్చుక గూళ్ళు, పచ్చని పైర్లు, పాడి, పంటధాన్యాలు, ఆడపడచుల సోయగాలు, గంగిరెద్దు నృత్యాలు అత్యంత ఆనందం కల్గజేశాయి. సృజనాత్మకమైన ముగ్గులు నేత్రా



నందం కలగజేశాయి. అరుదైన పక్షులు అంతరించే రోజుల్లో అభయారణ్యాలు గుడ్డిలో మెల్లగా పనిచేస్తాయి.

వాస్తు రామచంద్ర, రాంజీనగర్ నెల్లూరు.

సమయోచితం

ఆదివారం పత్రిక స్నేహలో కోటేశ్వరరావు గారి వ్యాసం చదివాను. చాలా బాగున్నది. 15వ పేజీలో 'అంతా చమురు' అన్న శీర్షిక కింద వున్న పేరాలో 'మహమ్మద్ మొసాద్ నూతన ప్రధానిగా ఎన్నికయాడు' అని వ్రాశారు. నాకు గుర్తు వున్నంత వరకు మహమ్మద్ మొసాదిక్ అని వుండాలి. సరి చూడగలరు. దేశాల సార్వ భౌమ త్వమూ, విదేశాంగ విధానాల మీదా దాడి చేస్తూ అమెరికా తన ఆధిపత్యాన్ని చాటుతున్న ప్రస్తుత స్థితిలో ఇరాన్ పైన వ్రాసిన వ్యాసం సమయోచితం. ఇరాన్ సమస్య చారిత్రక మూలాలను పాఠకులకు అందించటం అభినంద నీయం. పటాలు కూడా జత చేశారు.

పర్స సత్యనారాయణ, హైదరాబాద్



ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహితులు, సహోద్యోగులు, ఇరుగుపొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్వించ చండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచికరమైన వంటలు, అల్పాహారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుంటారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదలచుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోకనగర్, హైదరాబాద్-20.

ఆరోగ్యం

డాక్టర్ అనిల్ చెరుకూరి,

గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్,
గ్లోబల్ హాస్పిటల్స్, హైదరాబాద్.

కథా నిలయం
ENTERED
శ్రీకాకుళం

కడుపు నొప్పి...ఎన్నో రకాలు

మనం సాధారణంగా 'పొట్ట నొప్పి' అంటుంటాం. ఇది చాలా సాధారణంగా వాడే పదం. కడుపులో ఎలాంటి ఇబ్బంది ఉన్నా, నొప్పి ఉన్నా, మంటగా వున్నా, గ్యాస్ వున్నట్లనిపించినా ఈ పదం వాడుతుంటాం. పొట్టనొప్పికి చిన్న కారణం నుంచి అతి పెద్ద కారణం వరకు ఎన్నో రకాలున్నాయి.

కారణాలనేకం....

మామూలుగా తిన్న ఆహారం సరిగ్గా అరక్కపోయినా, ఎక్కువ కొవ్వున్న మసాలా ఆహారం తీసుకున్నా, నమలకుండా గబగబా ఆహారాన్ని మింగేసినా, సమయం ప్రకారం ఆహారం తీసుకోకపోయినా, ఆహారం ఒకసారి తీసుకునే దానికి మరోసారి తీసుకునే దానికి మధ్యలో ఎంతో ఎడం ఉన్నా, మద్యం సేవించడం, పొగాకు నమలడం, కొన్ని రకాల పెయిన్ కిల్లర్స్ వాడడం వల్ల కడుపులో నొప్పి రావచ్చు. ఈ నొప్పి కొన్ని గంటలు మాత్రమే ఉంటుంది. తేన్పులతోనో, విరేచనంతోనో, వాంతితోనో ఈ నొప్పి తగ్గుతుంటుంది. కడుపులో ఉన్న అవయవానికి ఇన్‌ఫ్లమేషన్ లేక ఇన్‌ఫెక్షన్ వచ్చినా కడుపులో నొప్పి రావచ్చు. కొన్నిసార్లు సమస్య ఏ ఊపిరితిత్తులలోనే, గుండెలోనో వెన్నులోనో ఉన్నా, కడుపులో నొప్పి రావచ్చు. సాధారణంగా కడుపులో నొప్పి, గ్యాస్ట్రయిటిస్ (జీర్ణాశయ వాపు), పెప్టిక్ అల్సర్స్ (కడుపులో పుళ్లు), పిత్తాశయంలోని రాళ్లు, అపెండిసైటిస్, మూత్రపిండంలోని రాళ్లు, కొలైటిస్ ఇన్‌ఫెక్షన్ (పెద్దపేగులో ఇన్‌ఫెక్షన్), హెపటైటిస్, పాంక్రియాటైటిస్ (క్లోమ గ్రంథి వాపు) లాంటి అనారోగ్యాలు కలిగినప్పుడు వస్తుంటుంది. మహిళల్లో రిప్రొడక్టివ్ ట్రాక్, పీరియడ్స్ సమయంలో, యూరినరి-జెనిటల్ ట్రాక్ ఇన్‌ఫెక్షన్స్, ఎక్టొపిక్ (గర్భసంచిలో కాకుండా బయట పిండం పెరగడం) ప్రెగ్నెన్సీలలో కడుపు నొప్పి వస్తుంది.

ఏ నొప్పో తెలుసుకోవడం ఎలా?

మన సౌకర్యం కోసం పొట్టని తొమ్మిది భాగాలుగా విభజిద్దాం.

బొడ్డుకు పైభాగంలో పొట్ట మధ్యలో నొప్పి వస్తే పెప్టిక్ అల్సర్, గ్యాస్ట్రయిటిస్, పాంక్రియాటైటిస్, పిత్తాశయంలో రాళ్లు, హార్ట్ అటాక్‌లో గుండె కింద నుంచి వచ్చే నొప్పి కావచ్చు. ఛాతీ ఎముకల కింది భాగంలో కుడి పక్కన నొప్పి వస్తే హెపటైటిస్, లివర్ యాబ్సెస్, పిత్తాశయంలో రాళ్లు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ కావచ్చు.

ఎడమ రిబ్స్ కింద నొప్పి వస్తే స్ప్లీన్ పెద్దదై ఉండొచ్చు. పాంక్రియాటిక్ టెయిల్ (క్లోమ గ్రంథి) డిసీజ్ కావచ్చు.

బొడ్డు చుట్టూ నొప్పి వస్తే చిన్న పేగుల అనారోగ్యం వల్ల కావచ్చు. బొడ్డుకి అటు, ఇటు నొప్పి వస్తే ఆ నొప్పి మూత్రపిండాల వల్ల కావచ్చు.

గజ్జలపైన కుడిపక్కన నొప్పి వస్తే అపెండిసైటిస్, మూత్రనాళాల్లో రాళ్లు, టెస్టిస్ (వృషణాలు) నుంచి నొప్పి, గైనిక్ ఇన్‌ఫెక్షన్, ఎక్టొపిక్ ప్రెగ్నెన్సీ వల్ల కావచ్చు.

బొడ్డు కింద యూరినరీ బ్లాడర్ (మూత్రాశయం), పెద్దపేగులు, గైనిక్ సమస్యల వల్ల కావొచ్చు.

పెద్ద పేగుల నొప్పి పెద్ద పేగులున్న ప్రాంతమంతా వస్తుంది. టెస్టిస్ తాలూకు నొప్పి వృషణాలలో రావచ్చు. గజ్జలలోకి పాకొచ్చు.

మూత్రపిండాల నొప్పి లంబార్ ప్రాంతం నుంచి టెస్టిస్ వరకు రావచ్చు. మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే నొప్పి లంబార్ ప్రాంతం నుంచి, టెస్టిస్ వరకు రావచ్చు. అపెండిసైటిస్ నొప్పి కడుపు పైభాగం నుంచి ప్రారంభమై రైట్ ఇలియక్ ఫోసా వైపు వ్యాపిస్తుంది.

లక్షణాలను బట్టి ఏ ప్రాంతంలోని అవయవం అనారోగ్యానికి గురైందో తెలుసుకోవాలి. అబ్డామిన్ (పొత్తికడుపు) అల్ట్రాసౌండ్ పరీక్ష, ఎండోస్కోపిక్ పరీక్షలతోపాటు లివర్ ఫంక్షన్ టెస్ట్, రక్తపరీక్షలు, సీరమ్ అమైలేజ్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్స్, మూత్ర పరీక్షలు చేయించాలి.

అప్పటికీ సమస్య తేలకపోతే స్మాల్ బవెల్ బేరియమ్స్, సిటి స్కాన్, కొలనొస్కోపీ చేస్తారు.

ఏ కారణంతో కడుపు నొప్పి వచ్చిందన్న దానిని బట్టి చికిత్స ఉంటుంది. చాలా కడుపు నొప్పులు రెండు మూడు గంటల్లో తగ్గిపోతాయి. కడుపు నొప్పికి డాక్టర్ సలహా ప్రకారం మందులు తీసుకోవాలి. ఆహారనాళం మూసుకుపోతే బెలూన్ డయాలటేషన్ చేయాల్సి వస్తుంది. అపెండిసైటిస్, గాల్ బ్లాడర్ స్టోన్స్, ఆహార నాళంలో అడ్డంకులకు, ఇంకా మరికొన్ని వాటికి కడుపు నొప్పి తగ్గడానికి శస్త్ర చికిత్స అవసరం.

కాబట్టి కడుపు నొప్పికి కారణాన్ని వెంటనే తెలుసుకోవాలి. తగ్గ చికిత్స వెంటనే చేయించకపోతే ఇది ప్రాణాల్ని తీయొచ్చు. ❄

ఎస్. వెంకట్రావు

పేదరికం మనిషి జీవితంలో వెలుగు లేకుండా చేస్తుంది. ఆకలి, అవిద్య, అనారోగ్యం వంటి వాటివల్ల జీవితాల్లో వెలుగు లేకుండా పోవడం మాత్రమే కాదు ... పెద్ద ఎత్తున కంటి చూపు పోగొట్టడం ద్వారా కూడా పేదరికం వారి జీవితాల్లో వెలుగులు లేకుండా చేస్తోంది. ప్రపంచ అంధుల్లో సగం మంది భారతీయులేనంటే మనం సిగ్గుతో తలవంచుకోవాలి. దేశంలో 1.5 కోట్ల మంది పూర్తి గుడ్డి వాళ్లున్నారని ఒక సర్వేలో తేలింది. దానికి పదిరెట్లు అంధత్వ సమస్యలతో బాధపడుతున్న వారున్నారు. విశేష మేమంటే వీరిలో అత్యధిక శాతానికి నివారించ దగ్గ అంధత్వం ఉంది. అంటే కాస్త పౌష్టికాహారం అందిస్తే అత్యధికులు అంధత్వం బారినుండి తప్పుకుంటారు.

అభివృద్ధి - అంధత్వం

ప్రపంచం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అందులోనూ భారత్, చైనా వంటి ఆసియా దేశాలు అభివృద్ధిలో ప్రపంచానికే నాయకత్వం వహిస్తున్నాయి. భారత్ అభివృద్ధి గతంలో ఎన్నడూ లేనంత హెచ్చు స్థాయిలో కొనసాగుతోంది. ఏటా సుమారు 8 శాతం అభివృద్ధితో 'భారత్ వెలిగిపోతోంది'. ప్రపంచ కుబేరుల జాబితాలో భారతీయుల సంఖ్య ఏటేటా పెరిగిపోతోంది......ఇదంతా నాణేనికి ఒక పార్శ్వం మాత్రమే. మరోవైపు దేశంలో పేదరికం నాగరిక సమాజానికి వుండాల్సిన అనేక లక్షణాలను మన ప్రజలకు లేకుండా చేస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన 60 ఏళ్ల తరువాత కూడా మానవునికి ఉండాల్సిన కనీసావసరాలు లేని దేశాల్లో మనది అగ్రస్థానంలో కొనసాగుతోంది. సురక్షితమైన మంచినీరు, మనిషిగా బ్రతకడానికి కావలసిన పారిశుధ్యం, కనీస ఆరోగ్య సదుపాయాలు, కనీస విద్య, విజ్ఞానం...ఇలా అనేక విషయాల్లో భారత దేశం ప్రపంచంలోనే అత్యంత అధ్వాన్న స్థితిలో ఉంది. దీనంతటికీ కారణం పేదరికం. ప్రజలకు ఆదాయాలు లేకపోవడం. మన పత్రికల నిండా కుబేరుల గురించి పరిపరి కథనాలు వస్తాయి గాని ప్రజలు ఇప్పటికీ ఇంత దుర్భర దారిద్ర్యంలో ఎందుకున్నారో విశ్లేషణలు మాత్రం కనిపించవు. ఆర్థికాభివృద్ధిలోనే కాదు ఆదాయ వ్యత్యాసాల్లో కూడా భారత దేశం అగ్రస్థానంలోనే దూసుకుపోతోంది. ఒకవైపు ప్రపంచ కుబేరుల జాబితాలో మన వారి సంఖ్య పెరిగిపోతుంటే దేశంలోని వంద కోట్ల ప్రజల్లో 83.6 కోట్ల మంది రోజుకు అర డాలరు (అంటే సుమారు రు. 20) కన్నా తక్కువ ఆదాయంతో జీవించాల్సి వస్తోందని ఇటీవల విడుదలైన ఒక అంతర్జాతీయ నివేదిక తెలిపింది. జాతీయ నమూనా సర్వే ప్రకారం 2004-2005లో దేశంలో 28 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. వీరిలో 75 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నారు. అంటే మన గ్రామాలు ఎంతటి దారిద్ర్యంలో మగ్గుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో నెలకు రు. 356... పట్టణాల్లో రు 538 కన్నా తక్కువ ఆదాయం వచ్చేవారిని దారిద్ర్య రేఖకు దిగువనున్న వారిగా పరిగణిస్తున్నారు.

పేదరికం మనిషి జీవితంలో వెలుగు లేకుండా చేస్తుంది. ఆకలి, అవిద్య, అనారోగ్యం వంటి వాటివల్ల జీవితాల్లో వెలుగు లేకుండా పోవడం మాత్రమే కాదు ... పెద్ద ఎత్తున కంటి చూపు పోగొట్టడం ద్వారా కూడా పేదరికం వారి జీవితాల్లో వెలుగులు లేకుండా చేస్తోంది. ప్రపంచ అంధుల్లో సగం మంది భారతీయులేనంటే మనం సిగ్గుతో తలవంచుకోవాలి. దేశంలో 1.5 కోట్ల మంది పూర్తి గుడ్డి వాళ్లున్నారని ఒక సర్వేలో తేలింది. దానికి పదిరెట్లు అంధత్వ సమస్యలతో బాధపడుతున్న వారున్నారు. విశేష మేమంటే వీరిలో అత్యధిక శాతానికి నివారించ దగ్గ అంధత్వం ఉంది. అంటే కాస్త పౌష్టికాహారం అందిస్తే అత్యధికులు అంధత్వం బారినుండి తప్పుకుంటారు. గత డిసెంబరు బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం ప్రపంచంలోని అంధుల్లో 90 శాతం వర్ధమాన దేశాల్లోనే ఉన్నారు. ధనిక దేశాల జనాభాతో పోలిస్తే పేద దేశాల్లో అథత్వం బారిన పడిన వారి సంఖ్య 3 నుండి 4 రెట్లు ఎక్కువగా ఉంటోందని అధ్యయనం తెలిపింది. మన దేశంలో గర్భవతులకు సరైన పౌష్టికాహారం లేకపోవడం వల్ల పుట్టుకతోనే పిల్లలు అంధులుగా మారుతున్నారు. అమెరికా, బ్రిటన్‌లలో 10,000 మంది పిల్లల్లో ముగ్గురు అంధులుగా పుడుతుంటే భారత దేశంలో ఎనిమిది మంది అంధులుగా పుడుతున్నారు. ప్రపంచంలోనే అంధులైన పిల్లల్లో అత్యధిక శాతం భారత్‌లో ఉన్నారు.

పౌష్టికాహార లోపంతో బాటు ప్రమాదకరమైన వృత్తుల్లో పనిచేయడం, సరైన వైద్య సంరక్షణ లేకపోవడం, అనారోగ్యకర పరిస్థితులు...మొదలైనవన్నీ దేశంలో అంధత్వం పెరగడానికి కారణం. క్యాటరాక్ట్ (శుక్లాలు) వల్ల కంటిచూపు మందగించడం అనేది ఉష్ణ దేశాల్లో సహజం. ఇక్కడ సూర్యుని కాంతి నుండి ప్రసరించే అతినీలలోహిత కిరణాలు (అల్ట్రావయొలెట్ రేడియేషన్) కంటి చూపుపై ప్రభావం చూపిస్తుంది.

మన దేశంలో 60 శాతం పైగా అంధత్వ సమస్యలు క్యాటరాక్ట్ వల్ల సంభవిస్తున్నాయి. మిగిలిన వారిలో 12.3 శాతం గ్లాకోమా (దృశ్యనాడిపై అధిక ఒత్తిడి కారణంగా వచ్చే వ్యాధి), 8.7 శాతం వృద్ధాప్యం, 4.8 శాతం మధుమేహంవల్ల రెటీనా దెబ్బతినడం వంటివాటి వల్ల వస్తోంది. కాస్త వైద్య సహాయం అందిస్తే వీటిలో చాలా సమస్యలను పోగొట్టి కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. ముఖ్యంగా చాలా తక్కువ ఖర్చుతో క్యాటరాక్ట్‌ను నివారించవచ్చు. కాని అణు బాంబుల తయారీలో ప్రపంచంతో పోటీపడుతున్న భారత పాలకులు ఈ విషయంలో మాత్రం పోటీకి సిద్ధం కావడం లేదు సరికదా ప్రభుత్వ పరంగా కనీస బాధ్యత కూడా నెరవేర్చడం లేదు.

మనం అంధత్వంలో ఎక్కడున్నామని చూసి గర్వపడాలి గాని అణు బాంబుల తయారీలో ఎక్కడున్నామని చూసి కాదు. ఒక అణుబాంబు తయారీ చేయడానికి చేసే ఖర్చుతో కోటి మందికి కంటి చూపు తేగలం. అణుబాంబు తయారీనా? అంధత్వ నివారణా? ఏది ముఖ్యం? అని తేల్చుకోవాల్సింది మనమే. ❄

తంగ్‌డీ కబాబ్

కావలసిన పదార్థాలు

చికెన్ లెగ్స్- ఎనిమిది (కింది భాగాలు), అల్లం ముక్క- 1 అంగుళం, ఎండు మిరపకాయలు - 4-5, జీలకర్ర-1 టీ స్పూను, వెల్లుల్లి రేకలు- నాలుగైదు, గరం మసాలా- 1 టీ స్పూను

తయారు చేసే విధానం

మసాలా దినుసులన్నింటిని కలిపి మెత్తగా ముద్దగా నూరి పెట్టుకోండి.

కోడి కాళ్లను బాగా కడిగి శుభ్రం చేసి, తడి అద్ది పొడిగా చేసుకొని, నూరుకున్న ముద్దను వాటిపై పూర్తిగా అంటుకునేలా రాయాలి. వీటిని ఒక పాత్రలో వుంచి మూత పెట్టి నాలుగైదు గంటలు బాగా ఊరనివ్వండి.

తర్వాత కుంపటిపై సెగలో చక్కగా అన్ని వైపులా ఎర్రగా కాల్చి, ఉల్లి చక్రాలు, నిమ్మకాయ ముక్కలు, గ్రీన్ చట్నీతో వడ్డించండి.

రుచి

టొమేటో పలావ్

కావలసిన పదార్థాలు

బియ్యం - 1/2 కిలో, కొబ్బరి చిప్ప - 1- అంగుళం
ఉల్లిపాయలు- 5, ఎండుమిర్చి-10
దాల్చిన చెక్క ముక్కలు-2, డాల్డా- 200 గ్రాములు
టొమేటోలు-1/4 కిలో, పచ్చిమిర్చి- 8
అల్లం ముక్క-ఒక అంగుళం, లవంగాలు- 1 చెంచా
మెంథాల్- 10 గ్రా॥

తయారు చేసే విధానం

బియ్యం కడిగి ఒక బుట్టలో వేసుకోవాలి. టొమేటోలు, కొబ్బరి కోరు, ఎండు మిర్చి, అల్లం ఒక బాండీలో నూనె లేకుండా వేయించి మెత్తగా రుబ్బుకొని ఒక గిన్నెలో పెట్టుకోవాలి. కుక్కర్‌లో డాల్డా వేసి మషాలా దినుసులన్నీ వేసి బాగా వేగాక తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. ఆరబోసిన బియ్యాన్ని కూడా బాగా వేయించాలి. ఇందులో మనం రుబ్బిన ముద్ద వేసి కలపాలి. బియ్యానికి ఒకటికి రెండింతలు నీరు పోసి తగినంత ఉప్పు వేసి బాగా కలియపెట్టాలి. తుంచుకున్న పుదీనా ఆకులను పైన వేసి మూత పెట్టాలి. దీన్ని కుక్కర్‌లో పెట్టి ఉడకనివ్వాలి. టొమేటో పలావ్ రెడీ.





చెగోడీలు

కావలసిన పదార్థాలు

మైదా పిండి - గ్లాసు, బియ్యం పిండి- 2 గ్లాసులు, వాము- కొంచెం, నూనె- 1/2 కిలో, షోడా ఉప్పు- చిటికెడు, ఉప్పు - తగినంత, పెసర పప్పు- టీ కప్పు

తయారు చేసే విధానం

ముందుగా మైదా పిండి, బియ్యం పిండి శుభ్రంగా జల్లించి పెట్టుకోవాలి. పెసర పప్పు గంట సేపు నానపెట్టుకోవాలి. తర్వాత వాటిని కడిగి ఈ పిండిలో వేయాలి. శుభ్రం చేసిన వాము, షోడా ఉప్పు కూడా పిండిలో వేయాలి. మెత్తని ఉప్పయితే అది కూడా వేయాలి. కాకపోతే ఉప్పు కళ్ళు నీళ్ళలో వేసి కరగబెట్టి పోసుకోవాలి. బాండీ పొయ్యి మీద పెట్టి ఒక గిన్నెడు నూనె మరగ పెట్టి ఈ పిండిలో పోయాలి. పిండిలో ముందు ఉప్పు వేస్తే మంచి నీళ్ళతోనూ ఉప్పు వేయకపోతే ఉప్పు నీళ్ళతోనూ పిండిని ముద్దగా కలుపుకోవాలి. ఈ పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకొని అర చేతికి నూనె రాసుకొని ఈ ఉండ అరచేతిలో పెట్టుకొని సన్నపుల్లగా తయారు చేసుకొని గుండ్రంగా పెట్టి రెండు చివరలూ కలపాలి. అలా చేస్తే ఉంగరాల లాగా అవుతాయి. పిండంతా అలా గుండ్రంగా చేసి పెట్టుకోవాలి. స్టౌ మీద బాండీ పెట్టి నూనె పోసి కాగిన తరువాత వీటిని కాసిని, కాసిని వేసి ఎర్రగా వేయించుకోవాలి. ఇవి 15 రోజుల వరకు నిల్వ ఉంటాయి.

(ఉండలు చేయకపోతే పిండిని చక్కిడాల గిద్దలలో ఒక్క బెజ్జం ఉన్న పెట్టి పీట మీద పొడవుగా వత్తండి. దీనిని అంగుళం ముక్క చొప్పున తీసుకొని అరచేతిలో పెట్టి వేలితో రాసి చివరలు కలపండి. ఇలాగే అచ్చంగా బియ్యం పిండితో కూడా చేసుకోవచ్చు).

1969లో తెలంగాణా ప్రాంతంలోనూ, 1973లో ఆంధ్ర ప్రాంతంలోనూ వేర్పాటు వాద ఆందోళనలను కాంగ్రెస్ నేతలు రెచ్చగొట్టిన సందర్భాలలో సిపిఎం ఆమోదించిన తీర్మానాలు కూడా ఈ పుస్తకంలో వున్నాయి. ప్రభుత్వాల విధానాల వల్ల నిరుద్యోగం, ఆర్థిక సమస్యలతో పెరిగిన అసంతృప్తిని పదవుల కోసం దారి తప్పించిన ఫలితమే ఇది. అలాగే ముల్కీ సమస్య, వివిధ ప్రాంతాలలో ఉద్యోగ నియామకాలు వగైరాలకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర సర్కారుల ఉత్తర్వులు, కోర్టు జోక్యాల పర్యవసానాలను ఇవి తెలియజేస్తాయి. మొత్తంపైన ఇవన్నీ రాష్ట్రం ఏర్పాటు, వేర్పాటు ఉద్యమాల పూర్వాపరాలు ఎరుక పరుస్తాయి.



రాష్ట్ర ఆవిర్భావం

రాజకీయ నేపథ్యం

తెలంగాణాపై రెండవ ఎస్సార్సీ ఏర్పాటుకు సంబంధించి కాంగ్రెస్ నాయకులు తలో విధంగా మాట్లాడి సరికొత్త రాజకీయ నాటకానికి తెర తీశారు. మరో వైపు టిఆర్ఎస్ దీనిపై మరో డెడ్‌లైన్ ప్రకటించి రాజకీయ వేడి పెంచుతున్నది. కేంద్ర పరిశీలకుడు వీరప్ప మొయిలీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వరకూ ఈ విషయంలో అటూ ఇటూ మాట్లాడుతూనే వున్నారు. దీనిపై ఆ పార్టీ నాయకులే పరస్పర విరుద్ధంగా మాట్లాడుతూ గందరగోళ పర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణాకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులపైన రకరకాల కథలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గడచిన చరిత్ర వివరాలు తెలియకపోతే ఎవరైనా పొరబడే ప్రమాదముంది. 'భాషా ప్రయుక్త సమైక్య రాష్ట్రాలు' అన్న ఈ పుస్తకం ఆ లోటు తీర్చేందుకు చాలా ఉపయోగపడుతుంది. యాభయ్యవ దశకంలో రాష్ట్రం ఏర్పడినప్పటి చరిత్రనే గాక డెబ్భయ్యలలో తెలంగాణా, ఆంధ్ర వేర్పాటు వాద ఆందోళనల తీరు తెన్నులను కూడా తెలియజేస్తుంది. ఈ అన్ని సందర్భాలలోనూ కాంగ్రెస్ నాయకులు ఎలాంటి కపట విన్యాసాలకు పాల్పడిందీ చెబుతుంది.

ఈ పుస్తకంలో వున్న 16 పత్రాలు గతంలో అధికారికంగా సమర్పించిన పత్రాలే తప్ప కొత్తగా కల్పించినవి కావు. వ్యక్తిగత వ్యాఖ్యానాలూ కావు. అందువల్ల రాజకీయంగా ఇవి చాలా విలువైనవి. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ వున్నప్పటి నుంచి తాజాగా ఏర్పాటయిన ప్రణబ్ ముఖర్జీ కమిటీకి సమర్పించిన నివేదిక వరకూ పొందుపర్చబడినందువల్ల ప్రస్తుత రాజకీయ ఘట్టాన్ని అర్థం చేసుకోవడానికి బాగా ఉపకరిస్తాయి.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణపై భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ 1954 ఏప్రిల్‌లో ఆమోదించిన తీర్మానంతో పుస్తకం మొదలవుతుంది. భాషా రాష్ట్రాల ఏర్పాటులో జాప్యాన్ని నిరసించడంతో పాటు రాష్ట్రాల పునర్విభజనపై నియమించిన ఫజల్ అలీ కమీషన్ విచారణాంశాలు లోపభూయిష్టంగా వుండటాన్ని ఎత్తిచూపింది. భాషా పరంగానూ సాంస్కృతికంగానూ ఏకరూపత కలిగి సన్నిహితంగా వున్న ప్రాంతాలను కలిపి పునర్వ్యవస్థీకరించే బదులు ఆర్థిక సామర్థ్యం, పరిపాలనా సౌలభ్యం వంటి అసంగతాంశాలను జొప్పించడంపట్ల అభ్యంతరాలు తెల్పింది. 1954 సెప్టెంబర్‌లోగా కమీషన్ మధ్యంతర నివేదికను సమర్పించాలని డిమాండ్ చేసింది. మొత్తం 20 రాష్ట్రాల ఏర్పాటుకు పేర్లతో సహా సూచనలు చేసింది. కేంద్రం రాష్ట్రాల మధ్య ద్రవ్య కేటాయింపుల దృష్ట్యా రాష్ట్రాల ఆర్థిక సామర్థ్యం గురించిన చర్చ అర్థంలేనిదని స్పష్టం చేసింది. రాష్ట్రాల ఏర్పాటు సందర్భంలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, సరిహద్దుల వంటి స్వల్పమైన విషయాలలో వివాదాలు పెరగకుండా చూడాలని చెప్పింది. దాంతోపాటే గిరిజన ప్రాంతాల ప్రత్యేక ప్రతిపత్తికి చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేసింది. ఇన్నేళ్ల తర్వాత కూడా పాలకపార్టీలు ఈ కోర్కెలను నెరవేర్చలేదని వీటన్నిటినీ వివరంగా చూస్తే ఎరుకపడుతుంది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలపై ఏర్పడిన ఫజలాలి కమీషన్‌కు 1954 జూన్‌లో సమర్పించిన నివేదికలో మొత్తం 21 అంశాలున్నాయి. రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాతిపదికగా వుండవలసిన నిబంధనలనూ, వాటిపై వస్తున్న అర్థరహితమైన అభ్యంతరాలను అందులో ప్రస్తావించింది. 1921లోనే మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన ఏర్పాటైన కాంగ్రెస్ కమిటీ అభిప్రాయాలను కూడా ఉటంకించింది. భాషా రాష్ట్రాలు పటిష్టంగా వుంటేనే దేశ సమైక్యత వర్ధిల్లుతుంది తప్ప దాని వల్ల సమగ్రతకు భంగం వాటిల్లుతుందనే భయం సరికాదని విశ్లేషించింది. హైదరాబాద్ రాష్ట్రాన్ని విడిగా కొనసాగించాలన్న వాదనలో పొరబాట్లను కూడా పేర్కొంది. దాన్ని విభజించకుండా దక్షిణ భారత దేశంలో ఎలాంటి భాషా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయలేమని కూడా స్పష్టంగా తెల్పింది.

ఫజలాలి కమీషన్‌కు 1954 ఏప్రిల్, జూన్ నెలల్లో ఆంధ్ర, తెలంగాణా కమిటీలు సమర్పించిన నివేదిక, అనుబంధ నివేదికలు విశాలాంధ్ర ఏర్పాటును గట్టిగా డిమాండు చేశాయి. ఉమ్మడి రాష్ట్రం వల్ల కలిగే సాంస్కృతిక ఆర్థిక ప్రయోజనాలను సోదాహరణంగా పేర్కొన్నాయి. ఇందుకు

భిన్నంగా ముఖ్యంగా అనుబంధ నివేదిక నాటి కాంగ్రెస్ నాయకుల సైంధవ పాత్రను, తప్పుడు వాదనలనూ సమగ్రంగా చర్చించి పూర్వపక్షం చేసింది. రాయలసీమ, తెలంగాణాలలోని కాంగ్రెస్ వాదులు ఇందుకు వ్యతిరేకత తెల్పడంలోని రాజకీయాలను నిశితంగా ఎండగట్టింది. తెలంగాణా ప్రాంతం ఆర్థికంగా మిగులు కలిగిందనే వాదన వాస్తవం కాదు. ఈ విషయమై కమ్యూనిస్టు పార్టీ అప్పటి గణాంకాలతో రెండు ప్రాంతాలలో పంటలు, ఇతర వనరుల వివరాలు ఇచ్చింది. విలీనం వల్ల వుభయులకూ ప్రయోజనమని నిర్ధారించింది. అధిక పన్నులు, అబ్కారీ ఆదాయమే నిజాం మిగులుకు కారణమని, తర్వాత కూడా దాన్నే కొనసాగించారని లెక్కలతో సహా తెల్పింది. ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేదని సాక్షాత్తూ హైదరాబాద్ ప్రభుత్వమే ఫైనాన్స్ కమీషన్‌కు తెలియజేసింది. 1950లోనే హైదరాబాద్‌ను విభజించాలని తీర్మానించిన కాంగ్రెస్ తర్వాత ప్లేటు మార్చింది. అయినా హైదరాబాద్ శాసనసభలోని 97 మంది ఎంఎల్ఎలలో 72 మంది విశాలాంధ్రకు సమైక్యాంధ్రను బలపర్చారు. జంటనగరాల కార్పొరేషన్లు కూడా ఈ మేరకు తీర్మానించాయి. మైనార్టీలు కూడా ఇందుకు సుముఖత ప్రకటించారు. కనక కేవలం రాజకీయ కుయుక్తులతో కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యతిరేకత తెల్పుతున్నట్టు ఆంధ్ర, తెలంగాణా కమ్యూనిస్టు కమిటీలు ఫజలాలి కమీషన్‌కు ఇచ్చిన నివేదికలో తెల్పడం చూస్తాం.

ఫజలాలి కమీషన్ సిఫార్సులు వెలువడిన తర్వాత 1955 అక్టోబరులో ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ఆమోదించిన తీర్మానంలో అనుకూల ప్రతికూల అంశాలను విశ్లేషించింది. హైదరాబాద్ రాష్ట్రాన్ని విభజించి కేరళ, కర్ణాటక మద్రాసు (కొత్త సరిహద్దులతో) రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని చెప్పడం ప్రజాభిప్రాయానికి అనుగుణమైంది. అయితే భాషను ప్రధాన ప్రాతిపదికగా తీసుకోకుండా ఫజలాలి కమీషన్ నిరాకరించడం పెద్ద తప్పు. రాష్ట్రాల ఏర్పాటు విషయంలోనూ దాని సిఫారసులు పరస్పర విరుద్ధ ప్రమాణాలను పాటించాయి. విశాలాంధ్ర వాంఛను కాదనలేక పోయింది. కాని మరో ఆరేళ్ల తర్వాతనే దాని ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలనడం అప్పటి తెలంగాణా శాసనసభ్యుల భావాలను విస్మరించడమే. అలాగే సరిహద్దుల విషయంలోనూ భాషా సూత్రాన్ని పాటించకుండా కమీషన్ పొరబాట్లు చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీకి మార్చి కేంద్రానికి అప్పగించాలన్నది మరో పెద్ద తప్పు సిఫార్సు. ఈ వివరాలన్ని తెల్పిన తర్వాత కమ్యూనిస్టు పార్టీ 1956 ఆగస్టు 15 నాటికి సమైక్య రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలంటూ అందుకుగాను కార్యాచరణను ప్రతిపాదించింది. ఉత్తరోత్తరా నవంబర్ ఒకటవ తేదీన అంధ్రప్రదేశ్ ఏర్పడింది.

ఆ తర్వాత కూడా 1969లో తెలంగాణా ప్రాంతంలోనూ, 1973లో ఆంధ్ర ప్రాంతంలోనూ వేర్పాటు వాద ఉద్యమాలను కాంగ్రెస్ నేతలు రెచ్చగొట్టిన సందర్భాలలో సిపిఎం ఆమోదించిన తీర్మానాలు కూడా ఈ పుస్తకంలో వున్నాయి. ప్రభుత్వాల విధానాల వల్ల నిరుద్యోగం, ఆర్థిక సమస్యలతో పెరిగిన అసంతృప్తిని పదవుల కోసం దారి తప్పించిన ఫలితమే ఇది. అలాగే ముల్కీ సమస్య, వివిధ ప్రాంతాలలో ఉద్యోగ నియామకాలు వగైరాలకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర సర్కారుల ఉత్తర్వులు, కోర్టు జోక్యాల పర్యవసానాలను ఇవి తెలియజేస్తాయి. అప్పట్లో సిపిఐ అనుసరించిన విధానాన్ని విమర్శిస్తూ ప్రధాన కార్యదర్శి సుందరయ్య రాసిన వ్యాసం కూడా చూడొచ్చు. మొత్తంపైన ఇవన్నీ రాష్ట్రం ఏర్పాటు వేర్పాటు ఉద్యమాల పూర్వాపరాలు ఎరుక పరుస్తాయి.

ఇక చివరగా ప్రత్యేక తెలంగాణా సమస్యపై సిపిఎం వైఖరి తెల్పుతూ 2005 మే లో ప్రణబ్ ముఖర్జీ కమిటీకి ఇచ్చిన నివేదిక వుంది. అంతకు ముందు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న వైఖరులను పునరుద్ఘాటించడంతో పాటు కొత్తగా వస్తున్న పాక్షిక వాదనలను తోసిపుచ్చింది. తెలంగాణా వెనుకబాటుకు కారణాలను చారిత్రికంగా అర్థం చేసుకోవాలన్న పిలుపు ప్రత్యేక రాష్ట్రంతో అది తొలగిపోదన్న స్పష్టీకరణలతో పాటు సామాజిక ఆర్థిక వెనకబాటు తనాలను పోగొట్టేందుకు నిర్దిష్టమైన సూచనలూ వున్నాయి. తెలంగాణా, ఇతర వెనకబడిన ప్రాంతాలలో నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యతనివ్వాలని, 610 జీవో ఖచ్చితంగా అమలు జరపాలని ఇంకా ఇలాంటి పలు ప్రతిపాదనలు వున్నాయి.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ(యం) తప్ప ఇతర పార్టీలన్నీ అప్పుడూ ఇప్పుడూ దీనికై పలురకాల పిల్లి మొగ్గలు స్వార్థపూరిత వ్యూహాలను అనుసరించడం వెనక కారణాలేంటో ఈ పుస్తకం చదివితే బాగా తెలుస్తుంది. ఆ రీత్యా ఇప్పుడు చాలా అవసరమైన పుస్తకం.

భాషా ప్రయుక్త
సమైక్య రాష్ట్రాలు
సిపియం వైఖరి వివరించే
ఐదు దశాబ్దాల పత్రాలు
వెల:30/-, పేజీలు 106/-,
ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్,
1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్.



సీరియల్

మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)

తెలుగు సేత: ముక్తవరం పార్థసారథి

జరిగినకథ

సైనికుల వల్ల మీకొచ్చిన ప్రమాదమేముంది! వాళ్ళు కేవలం నా రక్షణ కోసం" అంటూ నమ్మబలికాడు కాంచీ. అతడు అబద్ధమాడుతున్నాడని జాక్‌కు తెలిసిపోయింది. అదనపు బలగాలు తక్షణం వైదొలగాలని డిమాండ్ చేశాడు. అంతేకాదు. "జిం హుకర్' వుదంతం కూడా ఇంతటితో ముగిసినట్టే. అతడు మీకు లొంగిపోయే ప్రసక్తి లేదు. మాడాక్స్ అందరూ ఒకటే" అన్నాడు. "హుకర్‌ను ఏం చెయ్యాలో సైన్యం నిర్ణయిస్తుంది. హంతకులకు క్షమాభిక్ష దొరకదు" అంటూ అధికారికంగా ప్రకటించాడు కాంచీ.

జనరల్ జెఫర్ సన్

(37వ బాగం)

ఈ చర్చలు కొనసాగుతున్నప్పుడే, ఆకాశం మేఘావృతమై మంచు వాన కురిసింది (ఇరుపక్షాలు ఆరుబయట మైదానంలో సమావేశమయ్యాయి). వర్షంలో సంప్రదింపులు కొనసాగించలేమన్నాడు కాంచీ. "మాకన్నా మంచి దుస్తులే వేసుకున్నారు. మీరు ఎవరేం చెప్పినా మంచులాగ కరిగిపోను నేను" అంటూ ఎత్తిపొడుపుగా మాట్లాడాడు జాక్. ఈ వ్యాఖ్యను పట్టించుకోక, "రేపటి వరకు ఇక్కడో గుడారం ఏర్పాటు చేస్తాం. దాని కింద కూర్చొని మాట్లాడుకుందాం" అంటూ నిష్క్రమించాడు కాంచీ.

తెల్లవారి, టెంటు వెయ్యటానికి సన్నాహాలు ప్రారంభించారు సైనికులు. జాక్ ఈ అవమానాన్ని కూడా నిశ్శబ్దంగా భరించాడు.

రెండు రోజుల తర్వాత, ఆల్ఫ్రెడ్ మీచాంను తీసుకొని తన బాల్య స్నేహితుడు జాన్ ఫెయిర్ చైల్డ్ రాంచ్ కెళ్లి తమకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక మీదట జనరల్ కాంచీ, రెవరెండ్ థామస్‌లతో కలవటం కూడా తనకిష్టం లేదన్నాడు. జాక్ నిర్ణయంతో విస్మయం చెందిన ఫెయిర్ చైల్డ్, వైనెమా, ఫ్రాంక్ రిడిక్‌లను తీసుకొని సమావేశానికి వచ్చారు. మాడాక్స్ అందరూ అప్పటికే తమ నాయకుడి కోసం నిరీక్షిస్తున్నారు. కాస్త ఆలస్యంగా ప్రవేశించిన జాక్, బ్లూ యూనిఫాం వేసుకున్న (అమెరికన్ సైనికులను 'బ్లూకోట్స్' అంటారు) కాంచీ పట్ల తనకు నమ్మకం సడలిందన్నాడు". తమను అణచటానికి అదనపు బలగాలను తెచ్చి ప్రేమ నటించటమెందుకు?" అని ప్రశ్నించాడు. ఇక రెవరెండ్ థామస్: అతడు (క్రైస్తవ మత) ప్రచారకుడు. అంటే తమ మతాన్ని గాక తెల్లవాళ్ల మతాన్ని అనుసరించమని బోధిస్తాడు. "ఇప్పుడు మాట్లాడదాం. మీరిద్దరూ మంచివాళ్లు" అంటూ మీచమ్, ఫెయిర్ చైల్డ్‌ల వైపు చూశాడు జాక్. "లాస్ట్ రివర్ నుండి లావా బెడ్స్ దాకా మమ్మల్ని తరిమిందెవరు? నా తెగను నేను రక్షించుకోగలను. ఎవరి సాయమూ అక్కర్లేదు. మీ లాగే మేమూ ఆత్మగౌరవంతో బతకాలని కోరుకుంటున్నాం".

"లాస్ట్ రివర్, ఆరెగాన్‌లో వుంది. తెల్లవాళ్లను మాక్స్ అక్కడ హత్య చేశాడు" అన్నాడు మీచాం.

"నేరస్తులను శిక్షించేదాకా మన మధ్య శాంతి వీలుపడదు" అంటూ తీర్మానించాడు కమిషనర్.

చాలాసేపు ఆలోచించి, "మీ మాటల అర్థం నాకు తెలుసు. కనీసం ఈ లావా బెడ్స్‌నైనా మాకు వదలండి. ఎలాగోలా ఇక్కడే సెటిలవుతాం. మీ సైనికులను విరమించుకోండి. ఈ రాళ్లూ, రప్పలూ మీకెందుకూ పనికిరావు" అంటూ దీనంగా అర్థించాడు జాక్.

"హుకర్‌జిం, ఇతర హంతకులూ లొంగిపోతే తప్ప లావా బెడ్స్ దగ్గర కూడా వుండటం వీలు పడద"న్నాడు మీచామ్. భయపడక్కర్లేదు. చట్ట ప్రకారమే విచారణ జరుగుతుంది.

'ఎవరు విచారిస్తారు? తెల్లవాళ్లా? ఇండియన్లా?' అడిగాడు జాక్.

"అఫ్‌కోర్స్, వైట్ మెన్" అంగీకరించాడు మీచాం.

"సరే. మీరు కూడా లాస్ట్ రివర్ వద్ద మా స్త్రీలను, పిల్లలనూ హత్య చేసిన తెల్లవాళ్లను మా కప్పగించండి. మాడాక్ చట్టం ప్రకారం విచారణ జరుపుతాం" అన్నాడు జాక్.

"మాడాక్ చట్టం ఎప్పుడో చచ్చిపోయింది. ఇది తెల్లవాళ్ల పరిపాలన. తెల్లవాళ్ల చట్టం మాత్రమే అమలవుతుంది. ఒక దేశంలో రెండు చట్టాలుండవు" అన్నాడు మీచాం.

"పోనీ మీ చట్టం ప్రకారమే ఆ నేరస్తుల మీద విచారణ జరపగలరా?" మళ్ళీ ప్రశ్నించాడు జాక్.

ఇది అసాధ్యమని ఇద్దరికీ తెలుసు. "తెల్లవాళ్ల చట్టాలు తెలవాళ్ల రక్షణ కోసం. ఇండియన్ చట్టం ఎప్పుడో మరణించింది" అంటూ నవ్వాడు కమిషనర్.

"తెల్లవాళ్ల చట్టాలు తెల్లవాళ్ల కోసమే అయితే వాటితో మాకేం సంబంధం? హుకర్‌జింను మీకు అప్పగించే ప్రసక్తేలేదు. అతడు చేసింది తప్పేనని అంగీకరిస్తున్నాను. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తాను. కాని ఈ హత్యల పరంపరను ప్రారంభించింది మీరే అని గుర్తుంచుకోండి. మీ సైనికులను వుపసంహరించుకుంటే అన్ని సమస్యలూ సమసిపోయినట్టే" అన్నాడు జాక్.

"మీరు లావా బెడ్స్‌ను ఆక్రమించినంత వరకూ, సైనికులు కూడా ఇక్కడే వుంటారు" అన్నాడు మీచాం.

"నా ఆప్తమిత్రుడివి. నువ్వే అలాగంటే నేనేం చెయ్యను? యుద్ధం నా కిష్టంలేదు" అంటూ మీచాం చేయి పట్టుకొని రుద్ధకంఠంతో ప్రార్థించాడు జాక్.

"ఈ పరిస్థితిలో ఎవ్వరూ

చెయ్యగలిగిందేమీ లేదు. లావా బెడ్స్‌ని వదిలి రిజర్వేషన్‌కెళ్లండి. చట్ట ప్రకారం మీకు న్యాయం జరుగుతుంది" అన్నాడు మీచాం కటువుగా.

"కాని-మేం ఈ కొండల్ని వదిలితే, తదనంతర పరిణామాలకు నువు కూడా బాధ్యత వహించలేవు. నేను కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాదు. మాడాక్స్ నాయకుణ్ణి, వాళ్ళ క్షేమం చూడవలసింది నేనే. చావంటే నాకు భయం లేదు. కాంచీ కోరుకుంటే ఈ విషయం అతడికి నిరూపిస్తా" అంటూ పెద్దగా అరిచాడు జాక్.

ఇక మాట్లాడాల్సిందేమీ లేదని ఇద్దరికీ తెలుసు. క్యాంప్‌కు వచ్చి కాంచీతో చర్చలు జరపమని జాక్‌ను ఆహ్వానించాడు మీచాం. అక్కడేం జరగబోతోందో తెలిసి జాక్ నిరాకరించాడు. మొదట తన వాళ్లతో సంప్రదింపులు జరిపి ఒక నిర్ణయం తీసుకుంటానన్నాడు.

హుకర్‌జింను జాక్‌కు అప్పగించే అవకాశం లేదని కాంచీకి రిపోర్టు చేశాడు మీచాం. లావాబెడ్స్‌ను స్వచ్ఛందంగా వదిలి రిజర్వేషన్‌కు వచ్చే వాళ్లకో చివరి అవకాశమిస్తానన్నాడు కాంచీ. మరునాడు, వైనెమా ద్వారా ఈ వార్త జాక్‌కు చేరింది. ఇష్టపడిన వాళ్లు ఆమె వెంట ఆర్మీ క్యాంప్‌కు వెళ్లవచ్చు.

సోదరి సమక్షంలోనే మాడాక్స్ సమావేశం ఏర్పాటు చేశాడు జాక్. పదకొండు మంది మాత్రమే వైనెమో వెంట వెళ్లటానికి ఇష్టపడ్డారు.

హుకర్‌జిం, ష్కాంచిన్ జాన్, కర్లీ హెడెడ్ డాక్టర్ మరి కొందరు లొంగుబాటు ఆత్మహత్యా సదృశ్యమని వాదించారు. మాడాక్స్‌కు నిజమైన ద్రోహి కాంచీ. తమను అంతమొందించటానికి కుట్ర చేస్తున్నదతడే. తమను వదిలి, వైనెమో వెంట వెళ్లదలచుకున్న పదకొండు మందినీ అక్కడే చంపుతానని బెదిరించాడు హుకర్‌జిం.

ఆ సాయంత్రం వైనెమా, గుర్రం మీద కాంచీ క్యాంపుకు తిరుగు ప్రయాణమయ్యింది. దారిలో 'హూయిం' అనబడే ఒక మాడాక్ యువకుడు ఆమెను అడ్డుకుని, తిరిగి లావా బెడ్స్‌కు రావద్దని హెచ్చరించాడు. ఈ వార్నింగ్ ఆవిడకున్న 'తెల్ల మిత్రులకు' కూడా వర్తిస్తుందన్నాడు. కాంచీ పట్ల పగతో రగిలి పోతున్నాడు హుకర్ జిం. ఆర్మీ క్యాంప్‌కు చేరిన వైనెమా ఈ 'వార్త'ను తన భర్తకు తప్ప మరెవరికీ చెప్పలేదు. లావా బెడ్స్‌కు వెళ్లిన తెల్లవాళ్లకెవరికైనా హుకర్‌జిం చేతిలో చావు తప్పదు. ఫ్రాంక్ రిడిల్ తక్షణమే పొంచి వున్న ఈ ప్రమాదం గురించి కమిషనర్లకు తెలియజేశాడు గాని ఎవరూ నమ్మలేదు. కోపంలో మనుషులు అలా 'ప్రతిజ్ఞ'లు చెయ్యటం మామూలే అని తేలిగ్గా తీసేశారు.

అయితే, లావాబెడ్స్‌లో మాత్రం హుకర్‌జింకు సమర్థకులు పెరిగారు. చివరికి, ఏప్రిల్ ఏడు నాడు జాక్‌ను నిలదీసి భవిష్యత్ కార్యక్రమమేమిటో తక్షణం తేల్చాలన్నారు. తమ నాయకుడి మెతక వైఖరి తెగకే ప్రమాదకరమనీ, అతడు నమ్మక ద్రోహం కూడా చేసే అవకాశం లేకపోలేదనీ అనుకున్నారు.

"తెల్లవాళ్లను నమ్మకూడదు. వాళ్ల మాటల్ని నమ్మిన వాళ్ళను కూడా నమ్మకూడదు. ప్రతిసారీ వాళ్లు మనల్ని మోసం చేశారు. అదను చూసి మన మీద దాడి చేయటానికే సైనికులు సన్నాహాలు చేసుకుంటున్నారు" అంటూ ప్రారంభించాడు ష్కాంచిన్ జాక్.

తన అనుచరులందర్నీ గుహ వెలుపల గుమిగూడమన్నాడు జాక్. ఉదయం ఆహ్లాదకరంగా ఉంది. లే ఎండ చురుక్కుమంటున్నది. రాత్రి కురిసిన మంచు ఎప్పుడో కరిగిపోయింది. "గాలిలో ఎగిరే మేఘాలలా కదలాలని ఉంది. బతుకంటే అందరికీ తీపే. ప్రేమశక్తి గొప్పది. ప్రాణాల్ని రక్షించుకోవటమే మనిషికుండే మొదటి కోరిక. ప్రాణం కోసమే పోరాడతాడు. ప్రాణం కోసమే చంపుతాడు. హత్యలు కూడా ప్రేమలో భాగమే. మృత్యువునెవరూ కోరుకోరు. కాని త్వరలోనే మృత్యుదేవత ఇక్కడ విహరించబోతున్నదని నాకు తెలుసు" అంటూ తాత్వికంగా వుద్బోధించాడు జాక్.

"కనీసం ప్రతిఘటించకుండా, వాళ్ల చేతుల్లో కుక్కలాగ చావటమెందుకు? అందాకా వస్తే, నలుగుర్ని చంపే చస్తాను నేను" అన్నాడు బ్లాక్ జిం. ఈసారి, శాంతి చర్చలకోసం వచ్చిన కమిషనర్లను చంపటం మొదటి కర్తవ్యం.

తన అనుచరులు అదుపు తప్పుతున్నారని తెలుసుకున్నాడు జాక్. "వీళ్ళు హద్దు మీరితే తెగ మొత్తం నాశనమవుతుంది. హుకర్ జింకు ఏ ఆపదా రాకుండా చూసే పూచీ నాది. అలాగే, తెల్లవాళ్లతో ఘర్షణ కూడా నివారించాలి" కాస్త ఓపిక పట్టమన్నాడు జాక్.

"కళ్లున్న గుడ్డివాడివి నువ్వు. మన చుట్టూ మోహరించిన సైనికులు కనిపించటం లేదా? వాళ్ల దగ్గర కొత్త రకం తుపాకులున్నాయి. వాటి తూటాలు నీ తలకాయంత పెద్దవి. మనల్నందరినీ చంపి ఇక్కడ స్మశానశాంతి నెలకొల్పుతారు కమిషన్లు" అంటూ కోపంగా మాట్లాడాడు బ్లాక్ జిం.

"ఇంక చర్చలు అనవసరం. కలిసి పోరాడదాం లేదా కలిసి నేలకొరుగుదాం" అన్నది అందరి అభిప్రాయం.

"పరిస్థితి చేయిదాటి పోతున్నది. వాతావరణం కాస్త చల్లబడ్డాక మళ్లీ చర్చిద్దాం" అనుకొని నిష్క్రమించటానికి ప్రయత్నించాడు జాక్. కాని, బ్లాక్ జిం అతణ్ణి అడ్డుకుని, "ఈ సారి కాంచీ ఎదురుపడితే చంపుతానని వాగ్దానం చెయ్యమని" నిలదీశాడు.

"నేనలాంటి పని చెయ్యలేను. చెయ్యను"

"నువ్వు వాణ్ణి చంపకపోతే, నీ మనుషుల చేతిలోనే నీ చావు తప్పదు" అన్నాడు హుకర్ జిం.

అతడు తన నాయకత్వాన్ని సవాల్ చేస్తున్నాడని గ్రహించాడు జాక్.

"దొంగచాటుగా చంపటం పిరికి పందల చర్య. నా చేత అలాంటి నీచమైన పని ఎందుకు చేయిస్తారు?" అంటూ కోపంగా ప్రశ్నించాడు జాక్.

"పిరికిపందల చర్య ఎందుకవుతుంది? సైనికుల సమక్షంలో కాంచీని చంపటం గొప్ప సాహసకార్యమే" అంటూ ఛాలెంజ్ చేశాడు హుకర్ జిం.

ఏ వాగ్దానమూ చెయ్యకుండా, సభనుండి వెళ్ళిపోవటానికి కదిలాడు జాక్.

రెచ్చగొట్టటానికి, స్త్రీలు ఉపయోగించే శాలువా, ఇతర దుస్తులు అతడి మీదికి విసిరి, "నువ్వు మగాడివి కాదు. ఆడదానివి. మాడాక్ గా ఉండే అర్హత కూడా నీకు లేదు. నీతో మాకు సంబంధం తెగిపోయింది" అంటూ హేళనగా నవ్వారు.

తన నాయకత్వానికది పరీక్ష. వాళ్ల కోరిక తీర్చక తప్పదు.

"కాంచీని చంపుతాను" అని అడ్డుకున్న మనుషుల్ని పక్కకు తోసి వెళ్ళిపోయాడు జాక్. ఆ రాత్రంతా గుహలో ఒంటరిగా పచార్లు చేశాడు.

తరువాతి రోజుల్లో, వైనెమా, ఆర్మీ కాంపు నుండి సందేశాలు తీసుకొని రాలేదు. కాంచీ కోసం నిరీక్షించిన మాడాక్స్, బాస్టన్ చార్లీ (ఇతనికి ఇంగ్లీషు వచ్చు)ని కమిషనర్ల వద్దకు దూతగా పంపారు. ఏప్రిల్ 11న తమ సమావేశం జరుగుతుందనీ, ఆనాడు కాంచీ తన అనుచరులతో చర్చలకు రావాలనీ జాక్ కోరినట్టుగా చెప్పాడు చార్లీ. ఇరు పక్షాలూ నిరాయుధులుగానే అక్కడికి వస్తారు.

ఏప్రిల్ 10న, తన అనుచరులందర్నీ గుహ వెలుపల గుమిగూడమన్నాడు జాక్. ఉదయం ఆహ్లాదకరంగా ఉంది. లే ఎండ చురుక్కుమంటున్నది. రాత్రి కురిసిన మంచు ఎప్పుడో కరిగిపోయింది. "గాలిలో ఎగిరే మేఘాలలా కదలాలని ఉంది. బతుకంటే అందరికీ తీపే. ప్రేమశక్తి గొప్పది. ప్రాణాల్ని రక్షించుకోవటమే మనిషికుండే మొదటి కోరిక. ప్రాణం కోసమే పోరాడతాడు. ప్రాణం కోసమే చంపుతాడు. హత్యలు కూడా ప్రేమలో భాగమే. మృత్యువునెవరూ కోరుకోరు. కాని త్వరలోనే మృత్యుదేవత ఇక్కడ విహరించబోతున్నదని నాకు తెలుసు" అంటూ తాత్వికంగా వుద్బోధించాడు జాక్.

ఇంకా వుంది....

చందు

ప్రజా కవి
అందెశ్రీ అనుభవాల మాలిక



ప్రపంచీకరణ నీడలో చేను, చిలకా... వాము, వాగు... గొడ్డు, దొడ్డి... కొట్టుకుపోతున్నాయి. మానవ ఉత్పత్తి కొట్టుకుపోవడమే కాదు, అసలన్నింటికీ మూలమైన మనిషే మాయమైపోతున్నాడు. ఇదేం సంగతని ఓ పాటగా మలిచాను. ఇది నాకు అఖండ కీర్తి తెచ్చిపెట్టింది. నారాయణమూర్తన్నకు ఈ పాట నచ్చి తనకు కావాలంటూ 'ఎర్ర సముద్రం'లో పెట్టుకున్నాడు.

మాయమైపోతున్నడమ్మా... మనిషన్నవాడు...

మాయమైపోతున్నడమ్మా...
మనిషన్నవాడు...

బిరుదురాజు రామరాజుగారు 'జానపద వాఙ్మయం'పై భారతదేశంలో తొలి పరిశోధకులు. ఆయన నన్ను చేరదీసి తన దత్తపుత్రుడిగా ప్రకటించుకున్నందుకు నా జన్మంతా రుణపడి ఉంటాను. అమ్మ ప్రేమకు నోచుకోలేని నాపై మా అమ్మ సూరమ్మ చూపిన ప్రేమ ఇంతా అంతా కాదు. ఆ అమ్మతనపు ఆనవాళ్ళ రుణం తీర్చుకునేందుకు...

'చూడా చక్కని తల్లి...
చుక్కల్లో జాబిల్లి...
నవ్వుల్లో నాగామల్లి...
నా పల్లె పాలవెల్లి...
మళ్ళీ జన్మంటూ ఉంటే... సూరమ్మో.....
తల్లీ నీ కడుపున పుడతా మాయమ్మా...'

అంటూ రాశాను. నాకు ఖండాంతర ఖ్యాతి తెచ్చిన ఈ పాటను 'ఊరు మనదిరా' సినిమాకిచ్చాను. ఈ పాట విన్న ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ ఫణికుమార్ స్త్రీ పడుతున్న వెతలకు ఇది సరిగ్గా అతికినట్లుందని 'జన్మభూమి' కోసం తీసుకున్నారు. అందెశ్రీ ఎవరయ్యా అంటే... 'చూడా చక్కని తల్లి...చుక్కల్లో జాబిల్లి...' అని ప్రజల నాలుకలపై ముద్ర పడింది. మోహన్‌బాబన్న 'అధిపతి' తీస్తున్నప్పుడు గద్దరన్న పట్టుబట్టి ఆయన దగ్గరకు తీసుకెళ్ళి ఆ చిత్రంలో పాట రాసే అవకాశాన్ని కల్పించారు.

'ఆడ బతుకే పాడు బతుకని
ఏడుస్తావెందుకే చెల్లెమ్మా...
నువ్వు జడుస్తావెందుకే మాయమ్మా...
నీ అన్నను తోడునమ్మా... ' అనే పాట

రాశాను.

'వేగు చుక్కలు' చిత్రం కోసం
'కొమ్మ చెక్కితే బొమ్మరా...
కొలిచి మొక్కితే అమ్మరా...
ఆదికే ఇది పాదురా...
కాదంటే ఏదీ లేదురా...' అంటూ

రాశాను. కేవలం ఈ నాలుగు లైన్లలో మానవ ఇతిహాసాన్ని నిక్షిప్తం చేశాను.

సినిమా పాట పరంగా నారాయణమూర్తన్నకు రుణపడి ఉంటాను. నాకు పేరు తీసుకొచ్చిన ఎక్కువ పాటలు కోటి సంగీత సారథ్యంలో వచ్చినవే.

నిజామాబాద్‌లో నన్ను వెంబడించిన జోగినీ వ్యవస్థపై ఓ పాట రాశాను.

'ఒడిచే చెమటా చుక్కల్లోన...
పొడిచే పొద్దులు ఎన్నమ్మో...
బతుకు పోరూలోనా... నేలరాలే
ప్రాణాలెన్నమ్మా...
నిండూ బతుకూ మేడి పండు... నిత్యము
నీవు పచ్చీ పుండు...'

94లో 'వర్తమానం' అనే వార్తా పత్రిక ఆవిష్కరించబడింది. వేదికపై గద్దరన్న పాడిన తర్వాత, 'ఎవరన్నా పాడేవాళ్ళుంటే వచ్చి పాడండి' అని ఎనౌన్స్ చేశారు. మిత్రుడు ప్రభంజన్ కుమార్ నన్ను పాడమని పట్టుబడితే...

'పేదవాళ్ళ బతుకులు పెనం మీది
రొట్టెలు...
పొగసూరి మసిబారి కాలుతున్న
కట్టెలు...' అంటూ పాడాను. ఇది విన్న యలమంచి శేఖరన్న నన్ను పట్టుబట్టి జోగినీ వ్యవస్థ మీద అల్లిన పాటనే కథగా రాయించారు. అది 'గంగ' సినిమాగా వచ్చింది. నా జీవిత గమనంలోని మజలీల్లో ఇదొక సినిమా. ఈ మజలీకి శేఖరన్న ఆకృతి కలిగించి ఆత్మయ్యారు.

గత ఏడాది 'బతుకమ్మ', 'ఎర్ర సముద్రం' చిత్రాలకు పాటలు రాశాను. ప్రపంచీకరణ నీడలో చేను, చిలకా... వాము, వాగు... గొడ్డు, దొడ్డి... కొట్టుకుపోతున్నాయి. మానవ ఉత్పత్తి కొట్టుకుపోవడమే కాదు, అసలన్నింటికీ మూలమైన మనిషే మాయమైపోతున్నాడు. ఇదేం సంగతని ఓ పాటగా మలిచాను. ఇది నాకు అఖండ కీర్తి తెచ్చిపెట్టింది. నారాయణమూర్తన్నకు ఈ పాట నచ్చి తనకు కావాలంటూ 'ఎర్ర సముద్రం'లో పెట్టుకున్నాడు.

'మాయమైపోతున్నడమ్మా...
మనిషన్నవాడు...
మచ్చుకైనా లేడు చూడు...
మానవత్వమున్నవాడు...
నూటికో... కోటికో... ఒక్కడే ఒక్కడు...
యాడ ఉన్నాడో గానీ కంటికీ
కనరాడు...'.

ఇప్పటికి 20 సినిమాలకు పాటలు రాశాను. వీటిల్లో రెండు సినిమాలకు మాత్రమే బాణీలకు రాశాను. మిగిలిన పాటలకు నేను కట్టుకున్న బాణీలే.

ప్రజల పాట చిరంజీవి

సినిమా పాటలను, ప్రజా పాటలను జత చేసి చూడడమే తప్పు. వ్యాపారం, కథ పరిగణనలోకి తీసుకుని రూపాయి చుట్టూ తిరిగే కవిత్వమే సినిమా పాటలకు రాయాలి. కానీ ప్రజల పాట రాసుకున్నప్పుడు ప్రజలు, పల్లెను అలుముకుని, వాళ్ళను అనునిత్యం నడుపుతున్న సంస్కృతి, జీవన విధానం, కష్టం, సుఖం... ఇలా అన్నీ రాసుకోవడానికి, మేము స్వేచ్ఛా విహంగాలుగా వాళ్ళ జీవితాలలోకి తొంగి చూస్తాం. సంవత్సరంపాటు కష్టపడి రచన చేసి పాడితే, ముగ్గురి నుంచి 30 లక్షల మందికి చేరడానికి 30 సంవత్సరాలు పడుతుంది. కానీ, మీడియా ప్రభావంతో సినిమా పాట ఒక్క

రోజులో ప్రపంచానికి చేరువవుతోంది. కాకపోతే సినిమా పాట ఆయుష్షు గొప్పగా ఉంటే 100 రోజులు... ఆర్నెల్లు... కానీ ప్రజల పాట ఆయుష్షు చిరంజీవి. **'బండెనక బండికట్టి పదహారు బళ్ళు కట్టి ఏ బండ్లో పోతవు కొడకో...నైజాం సర్కారోడా...'** అనే ప్రజా పాట పుట్టి 60 ఏళ్ళు దాటింది. **'వందేమాతరం...'** పుట్టి వందేళ్ళు దాటింది. ప్రజల పాట జన పదమై జాతి పదమై వర్ధిల్లుతోంది. 'సమ్మక్క-సారక్క' జాతర జరిగే మూడు రోజుల్లో కోటి మంది భక్తుల్ని తెచ్చిపెడుతుంది. ఆ మూడ్రోజుల తర్వాత హడావుడి ఏమీ ఉండదు. సినిమా పాట కూడా అంతే. తుఫాను రేపుతుంది. మూడ్రోజుల్లో మాయమైపోతుంది. కానీ ప్రజా పాట నిత్య నూతనం... నిరంతర ప్రవంతి.

పాటతో మార్పొస్తుందా? పాటతో లోకం మారుతుందా? అని మొదట్లో నేను కూడా అభద్రతా భావానికి లోనయ్యాను. **'బండెనక బండి కట్టి...', 'ఏం పిల్లడో ఎల్దాం వస్తవా...'**

అనేవి జానపద గేయాలు. ఇవి ఉద్యమ గేయాలై ఎన్నో వేల మందిని కదిలించాయి. **'వందేమాతరం...'** 100 కోట్ల మంది భారతీయులకు సింబాలిక్‌గా నిలిచింది.

పాలకుల బుద్ధులు మారితేనే 'ఆదర్శ సమాజం'

నా దృష్టిలో ఆదర్శ సమాజం అంటే... కులానికి, మతానికి అతీతంగా ఉంటూ 'మనిషి తనవు మనుగడ' సాగేటట్లు ఉంటే అది ఆదర్శ సమాజం అనబడుతుంది. కుల, మత, వర్గ.... వైరుధ్యాల మధ్య ఆదర్శ సమాజం సాధ్యమని నేను చెప్పనుగానీ, వీటిని నడిపిస్తున్న మన పాలకుల బుద్ధులు మారితే 'ఆదర్శ సమాజం' అతి సునాయాసంగా అవతరిస్తుంది.

నేను పుట్టిన ఊర్లో... నేను తిరిగిన ప్రాంతాల్లో నేను పడ్డన్ని కష్టాలు అనుభవించిన వ్యక్తి కనిపించలేదు. కానీ నా కన్నా ఇంకా జుగుప్సాకరమైన జీవితాలను ఈడుస్తున్న వాళ్ళు ఎవరైనా ఉంటే కనిపారేసిన అనాథ పిల్లలై ఉంటారు. ఎందుకంటే... రక్తపు గుడ్డుగా కన్నవాళ్ళకు దూరమైన ఆ జన్మ ఎంతటి దుర్భరమో, దాని కంటే నా జన్మ మెరుగే. ఎందుకంటే పుట్టెడు కష్టాలు అనుభవించాను. అధిరోహించాను. అందుకే బతుకంటే గర్వంగా ఉంది. నన్నీ స్థాయిలో నిలబెట్టిన ప్రజలకు, పల్లెకు, పకృతికి, ఆదరించే దాతలకు, అన్నం పెట్టిన చేతులకు నా బతుకంతా చేతులెత్తి మొక్కుతూనే ఉంటాను.

❋

నవ్వుల్-పువ్వుల్

ఎన్ని మెట్లు?

ఇంటర్వ్యూ ఆఫీసర్ : హలో వెంకట్! నువ్వు ఇంటర్వ్యూ రూంకి మెట్లపై నుంచి వచ్చావు కదా! మొత్తం ఎన్ని మెట్లున్నాయి?

వెంకట్ : నాకు తెలుసు సార్! మీరూ అలా అడుగుతారని. అందుకే గోడపై నుంచి గెంతి మరీ వచ్చాను సార్.

ఎన్. శ్రీనివాసు, శ్రీకాకుళం.

బౌబౌ నాన్న

అమ్మ : బాబూ! అన్నం తిన్నావా?

బాబు : తినలేదమ్మా..!

అమ్మ : మరి గిన్నెలో అన్నం కనిపించట్లేదేంటి?

బాబు : కుక్కకు వేశానమ్మా

అమ్మ : అయితే మీ నాన్న మళ్లీ ఆకలంటున్నాడేంటి.!!

ఎం. గిరీష్, రంగారెడ్డి.

రెండు టెంకలు

(అప్పారావు, రంగారావు పక్కపక్కన కూర్చుని భోజనం చేస్తున్నారు. అప్పారావు దగ్గరున్న మామిడికాయలోని టెంక ఎగిరి రంగారావు ప్లేట్లో పడింది)

రంగారావు : ఒరేయ్! నా మామిడికాయలో రెండు టెంకలున్నాయి.

అప్పారావు: వుండి వుండొచ్చు. నా మామిడి కాయలో టెంక లేదు కదా.

మాటలు-బఠాణీలు

(భర్త సినిమా ఇంటర్వెల్‌లో పావు కేజీ బఠాణీలు తెచ్చి భార్యకు ఇచ్చాడు)

భార్య : ఏంటండి! మొత్తం నాకే ఇచ్చారు. మీరు తినరా?

భర్త : నేను మాట్లాడకుండా సినిమా చూడగలను.

కుదరదు

రంగారావు : ఏమయ్యా! లాటరీలో నా నెంబర్‌కు 20 కోట్ల రూపాయలు వచ్చాయంట కదా. ఇవ్వు?!

మేనేజర్ : అవును సార్! కరెక్టే !! అది మీ నెంబరే!!! ఇదిగోండి అన్ని కటింగ్స్ పోను 11 కోట్లు వచ్చాయి.

రంగారావు : కుదరదయ్యా. 20 కోట్లు ఇస్తే ఇవ్వు. లేకపోతే నా 100 రూపాయలు నాకు ఇచ్చేయ్.

టి. ప్రవీణ్, పాతమాజేరు, కృష్ణాజిల్లా.

అతికినట్టుండాలి

మాష్టారు : 'నాన్నా పులి' కథ విన్నారు కదా!... రామూ! ఈ కథ ద్వారా నువ్వు గ్రహించిన నీతి ఏమిటి?

రాము : అబద్ధమాడితే అతికినట్టుండాలి సార్.

చీకటి వ్యాపారం

(ఇద్దరు ప్రాణస్నేహితులు కలిసి మాట్లాడుకుంటున్నారు)

ఒకడు: ఒరేయ్! నేను ఈ మధ్యే ఓ చీకటి వ్యాపారం ప్రారంభించాను. చేతి నిండా డబ్బే. నువ్వూ నాతోపాటు ఆ వ్యాపారంలో చేరరాదూ. బాగా సంపాదించుకోవచ్చు.

రెండో వాడు: అలాగే! తప్పకుండా చేరతాను కానీ ఆ వ్యాపారమేదో చీకటిలో కాకుండా వెలుతురులో చేసుకుందాం. నాకసలే రేచీకటి. చీకట్లో ఏదీ కనిపించి చావదు.

ఎస్. వేణుగోపాల్, కరీంనగర్.



బాలనేస్తాలు

పది రంగులెక్కడబ్బా

y	d	o	r	a	n	g	e	m	z
e	r	l	o	n	g	r	x	s	o
s	b	o	b	l	u	e	r	a	n
t	a	w	l	h	w	e	y	m	w
e	a	d	a	p	i	n	k	u	h
o	e	y	c	l	a	o	s	t	i
r	p	g	k	j	t	d	m	y	t
a	r	r	g	b	r	o	w	n	e
y	a	e	j	p	p	v	e	s	a
m	l	y	e	l	l	o	w	y	d

హాయ్ చిన్నారులూ...ఈ అక్షరాల డబ్బాలో పది రంగులు అడ్డంగా, నిలువుగా, వంకరటింకరగా దాక్కున్నాయి. మీరేం చేయాలంటే... ఎలాగైనా వాటిని కనిపెట్టి సున్నా చుట్టాలి. మరి ఆలస్యం ఎందుకూ మొదలెట్టండి!

చుక్కల్లో చిక్కిన చిన్నది ఎవరో!



సరైన వరుస ఏది?

ఇదిగో ఇక్కడ ఓ పిల్లవాడి ఫొటో 5 ముక్కలైంది. పైగా చిందర వందరగా వుంది. మీరేం చేయాలంటే ఏ క్రమంలో పెడితే పిల్లవాడి ఫొటో చక్కగా కనిపిస్తుందో పరిశీలించి చెప్పాలి.

జవాబు: 3,5,2,1,4

మొత్తం సున్నాలెన్ని?



పూర్తి చేసేద్దాం

ఇదిగో పిడుగులూ! ఇక్కడ పులి, సింహం తలలు అసంపూర్తిగా వున్నాయి. మీరు మిగతా సగాన్ని పూరించాలి. ఓస్! అసలు మర్చేపోయాం. మీలాంటి చాకులకు ఇది పెద్దకష్టం కాదు కదా.



వాటి పేర్లు రాయండే

హమ్మయ్య... మీకు ఈ జంతువుల బొమ్మలను ఎప్పుడెప్పుడు చూయిద్దామా అనుకుంటే ఇప్పటికి కుదిరింది. మీరు వాటి ఆకారాలను చూశారుకదా. మరైతే యమ అర్జంటుగా వాటి పేర్లను కింది బాక్సుల్లో రాసేయండి.

S	O			
S	O			
S	O			
S	O			
S	O			
S	O			
S	O			

ఏడు పదాలు రాయండి

ఇదిగో బుజ్జాయిలూ... ఇక్కడ ఒక పట్టిక వుందికదా. అందులో ఆంగ్ల అక్షరాలు 'SO' తో మొదలయ్యే ఏడు పదాలను మీరు రాయాలి. మొదట సొంతంగా ఆలోచించండి. ఎంతకీ తెలీకపోతే మాత్రం డిక్షనరీ చూచి రాయండి. అవసరమైతే మీ పెద్దల సాయం కూడా తీసుకోండి. అప్పటికీ మీ వల్ల కాకపోతే మా సమాధానం చూడండి.

జవాబు:
son, sop, sorry, sound
song, soon, sow

తేడాగా వున్నదెవరోచ్

హేయ్ పిడుగులూ! ఇక్కడ కనిపిస్తున్న ముగ్గురు క్రిస్మస్ తాతయ్యలూ ఒకేలా వున్నారుకదూ. అలా అనుకుంటే పప్పులో కాలేసినట్టే. వారిలో ఇద్దరు మాత్రమే అచ్చుగుద్దినట్టు ఒకేలా వుంటారు. మూడో వారు వేరేగా వుంటారు. ఇంతకీ ఆయన ఎవరో కనిపెట్టండి చూద్దాం.

జవాబు: రెండు



అట్టమీది కథ

డా|| జె.పి. వైద్య

ప్రపంచంలో మనుష్యులందరూ ఒకేలా ఉండరు. ఒకే లక్ష్యంతో జీవించరు. 'లక్ష్యం' ఏదైనా జీవితంలో దాన్ని సాధించి తీరాలన్న గట్టి పట్టుదల, ఆత్మస్థైర్యం, మానసిక పరిపక్వత ఉన్న వాళ్ళు కృతకృత్యులవుతారు. జీవిత కాలంలో తాను అనుకున్నది సాధించడం బహుశా వాళ్లను 'లివింగ్ లెజెండ్'లా నిలిచేలా చేస్తుందేమో!

"ఎందాక బుద్ధి నెగడెడి నందాక జరింప వలయు నాత్మ బలమునన్" అని పెద్దలు వూరికే చెప్పలేదుగా!

మనం ఎంతగానో 'అభివృద్ధి చెందాం'... 'గెలిచాం' అని గోల పెట్టుకున్నా- ఇంకా చాలా విషయాల్లో 'ఎక్కడేసిన గొంగడి... అక్కడే' చాపతు గాళ్ళం. 'సమాజమూ- సమాజసేవా' అని ఊదరగొట్టే దంచుడు ఉపన్యాసాలు వినీ వినీ మన చెవులూ, మెదడూ మొద్దు బారిపోయింది. ఇప్పటికీ 'కుష్ఠు వ్యాధి' (లెప్రసీ) రోగులను చూసి ఆమడ దూరం పరుగెత్తి, అక్కడ నైతిక విలువలూ-మానవత గురించి చెప్పే మన వింత ప్రవృత్తి బహుశా ఇంకా కొన్ని తరాల దాకా మారదేమో? అందుకే - మనస్సులో కాస్తంత మానవతా భావాలు నింపుకొని మనం 1914 ప్రాంతం దునియాను చూసి వద్దాం రండి!



బీడు జీవితాల 'ఆనందవనం'

ఆంధ్రప్రదేశ్ ఉత్తర భాగంలో రాష్ట్రీయ రహదారి నెం 7 (వారణాసి-కన్యాకుమారి) నాగపూర్ - ఆదిలాబాద్ - హైదరాబాద్ - బెంగుళూరు మీదగా 2369 కి.మీ దూరం సాగుతుంది. ఆదిలాబాద్ నుండి నాగపూర్ మార్గంలో దాదాపు 100 కి.మీ. దూరంలో 'హింగణ్ ఘాట్' అని ఓ మాదిరి చిన్న పట్టణం ఉంది. నాడూ- నేడూ అది వ్యాపార కేంద్రం.

పసి వయసులోనే అపారమైన దయాగుణం

26 డిసెంబర్ 1914 నాడు ఒక కలిగిన బ్రాహ్మణ పరివారంలో ఓ ఆకతాయి కుర్రాడు జన్మించాడు. 'గారాల పట్టి' కాబట్టి ఆ గారాల కూచి చెప్పింది వేదం... పలికింది 'బంగారు మాట' అనుకున్నారు పెద్దవాళ్ళు. దినమంతా ఘరానా తిరుగుళ్ళు, కుర్రచేష్టలూ, కుప్పిగంతులూ, మల్ల యుద్ధాలూ, బలాదూరు స్టైల్లూ...! ఓ దీపావళి నాడు పిడికిలి నిండా కాసులు నింపుకొని యథాలాపంగా రోడ్ల పొడవూ, వెడల్పూ, లెక్కెడుతున్నప్పుడు... 'బాబూ! ధర్మం...! ఓ కానీ ధర్మం చెయ్యండి బాబూ' అనే ఆర్ద్రత నిండిన వేడుకోలు విన్పించింది మన గడుగ్గాయి గారాల కూచికి.

తక్కున నిలబడిపోయి నిశితంగా చూశాడు ఆ బిచ్చగాడి వైపు. కళ్ళంతా పీక్కుపోయి, జుట్టంతా జడలు కట్టి 'ఛీ' అనేలా ఉన్నది అతని అవతారం. వాడి చేతిలోని రేకు డబ్బాలో తన దగ్గరున్న కాసులన్నీ వేసేశాడు మనవాడు.

'అయ్యా! గుడ్డివాడిని... ఇలా రాళ్ళేయడం న్యాయమా?' అని గొణిగాడు బిచ్చగాడు.

గారాల బూచి అదో రకంగా చూసి - 'రాళ్ళేమిటీ? అవన్నీ వెండి నాణాలు తెల్సా?' అన్నాడు.

గుడ్డి బిచ్చగాడి గాజు కళ్ల నుండి జల జల రాలే కన్నీళ్ళు చూసి చలించాడు మనవాడు.

గారాల కూచి 'మెదడు' అందరికీ అర్థమయ్యేది కాదు. పధ్నాలుగేళ్ళు వచ్చేసరికి అడవుల్లోని 'మాడియా గోండుల'తో దోస్తానా చేసి అడవుల్లోకి జారుకునే వాడు షికార్ చేయడానికి.

తండ్రి మధన పడసాగాడు. తనయుడు తన 600 ఎకరాల విశాల సామ్రాజ్యాన్ని, తోటలనూ సాధికారికంగా, చూసుకోవాలని ఆయన తపన. గారాల బూచి 'లా' డిగ్రీ చేత పట్టుకొని 'వరోరా' పట్టణంలో పిల్ల లాయరుగా స్థిరపడ్డాడు. కాని రక్తంలో ఉన్న దూకుడు తత్వం, మొండితనం ఆకతాయితనం చెలరేగింది. సరికొత్త సూట్లూ, బూట్లూ, యమ స్పీడు రేసింగ్ కార్లూ, సిగరెట్లూ, క్లబ్బుల్లో జల్సాగా తాగటం, తిరగటం, హద్దు మీర సాగింది. ఇంటి వాళ్ళకు హీరోగారి వేపకాయంత వెర్రి ఏకంగా వేప చెట్టంత పెరిగిపోతుందేమో అనే ఆదుర్దా పట్టుకుంది. ఎంతటి కులాసా జల్సాల రాకుమారుడైనా 'గారాల బూచి' అప్పుడప్పుడు ఆకాశం కేసి చూస్తూ తీవ్రంగా ఆలోచించేవాడు.

ఆకతాయి మనసులో
బడుగు జీవుల గురించిన ఆలోచనలు

"నేను 10-15 నిముషాలు కోర్టులో వాదించడానికి 50 రూపాయలు వసూలు చేస్తే చేలల్లో, పొలాల్లో దినమంతా చెమట కార్చేవాళ్ళు సంపాదించేది ముష్టి 'ముప్పావలా'...!'వంటి ఆలోచనలు అతడిని 'బే చైన్' చేయసాగాయి. జమీందారీ వ్యవస్థకూ, అట్టడుగు జీవితాలు గడిపే కూలీలు, దళితులూ వారి జీవిత తత్వానికీ మధ్య ఉన్న వ్యత్యాసం అతడిని కలవర పెట్టాయి. వారి పేదరికం అతడిని కదిలించి వేసింది.

రవీంద్రనాథ్ ఠాగూర్ సంగీతం... కవిత్వం అంటే పడి చచ్చే మన 'గారాల బూచి- పిల్ల లాయర్' ఓరోజు చటాలున 'శాంతి నికేతన్'లో వాలాడు. మహాత్మాగాంధీ 'సేవా గ్రామ్'తో అనుబంధం పెంచుకున్నాడు. 'క్విట్ ఇండియా' ఉద్యమంలోకి దూకి 1942లో జైలు పాలయ్యాడు. గడ్డాలూ, మీసాలూ పెంచుకొని 'సాధువు'లా హిమాలయాల అందాల్లో 'జీవితపు అర్థాలు' వెతుక్కునే ప్రయత్నం చేశాడు. హరిజనులూ-

లెప్రసీ గురించి కొంత

"మైక్రో బ్యాక్టీరియం లెప్రే' అనే సూక్ష్మజీవి ద్వారా 'కుష్టువ్యాధి' వస్తుంది. నరాలను, నరాల చుట్టు వున్న భాగాన్నీ స్పందన లేకుండా చేస్తుంది. అందువల్ల రోగి 'స్పర్శజ్ఞానం' పోగొట్టుకుంటాడు. కొన్ని చోట్ల స్పష్టమైన ఆకారం లేని మచ్చల్లా అవి వ్యాపిస్తాయి. 'ట్యూబర్ కులాయిడ్ టైప్'లో 2-5 సంవత్సరాలలోపు... 'లెప్రో మాటస్ టైప్'లో 8-12 సంవత్సరాల లోపు మార్పులు బహిర్గతమౌతాయి. డాప్సోన్, రిఫాంఫిసిన్ లాంటి మందులతో కాస్త సమయం తీసుకున్నా రోగాన్ని నయం చేయవచ్చు. అంగవిక్షేపంతో, అనాకారిగా, అందవిహీనంగా తయారైన దురదృష్టవంతుల ఎడ 'దయా భావం' కాదు కావాల్సింది. ఆత్మవిశ్వాసం, ఆత్మబలం నింపే అవసరం ఉంది. 'కాన్ఫిడెన్స్, వర్క్ బిల్డ్స్ - చారిటీ డిస్ట్రాయ్స్' అన్న సూక్తితో 'ఆమ్టే'- వేళ్ళు లేని 'కుష్టు' రోగుల్లో చైతన్యం నింపగలిగారు. ఆత్మ విశ్వాసంతో మనకంటే ఉన్నతమైన మానవతావాదులుగా తీర్చి దిద్దగలిగారు.

గిరిజనులతో నేస్తం... వాళ్ళల్లో చైతన్యం తీసుకు రావాలని తపించాడు. ఇంటివాళ్ళు 'పిల్లగాడి పిచ్చి ముదిరిందిలా వుంది' అని దీర్ఘంగా నిట్టూర్పులు వదలసాగారు. మన 'గారాల బూచి- పిల్లలాయరు - కాషాయం సాధువు'... ఏదో కార్యక్రమంలో 'ఇందు గులే శాస్త్రి'ని చూసి మనస్సు పారేసుకున్నాడు. నేరుగా ఆ అమ్మాయి ఇంటికి వెళ్ళి- 'మీ అమ్మాయిని నేను పెళ్ళి చేసుకుంటాను. అనుమతించండి' అని అడిగాడు. అందమైన కవిత్వం ఒలకబోస్తూ అమ్మాయికి అభ్యుదయ భావాలతో కూడిన ప్రేమ లేఖలు రాయడం ప్రారభించాడు. వేపకాయంత వెర్రివున్న 'కాషాయం సాధువు'ను చూసి పెద్దవాళ్ళు ఖంగుతిన్నారు. ఆ అమ్మాయి దీర్ఘంగా ఆలోచించి 'అతనే నా భర్త' అనేసింది.

వాళ్ళిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యింది 1946లో. విజయం పొందిన ప్రతి పురుషుడి వెనక స్త్రీ ఒక మహాశక్తిగా ఉంటుందన్న మాట ఆయన జీవితంలో ఎంతగా ముద్రపడి పోయిందంటే రాజ్‌భవన్ కానీండి... రాష్ట్రపతి భవన్ కానీండి... గోండుల తాండాల్లో సభలు కానీండి.... వంద వేల సంఖ్యలో శ్రోతలు క్రిక్కిరిసిపోయిన అంతర్జాతీయ మహాసభైనా కానీండి. ఆయన సభను అలంకరించిన రాజకీయ వేత్తలనో, సామాజిక సేవలోని పెద్ద వాళ్ళనో 'గౌరవనీయులైన ఫలానా గారూ' అని సంబోధించే ఫార్మాలిటీస్ పాటించేవారు కాదు.

ఆ ఆకతాయే... బాబా ఆమ్టే

సాదాసీదాగా 'నా ప్రియమైన సాధనా మరియు మిత్రులారా' అనే ప్రసంగించేవారు. ఆయనే 94 సంవత్సరాల 'లివింగ్ లెజెండ్'-'మహామానవుడు' బాబా ఆమ్టే. మన దేశంలోనూ ప్రపంచంలోనూ 'మురళీధర్ దేవిదాస్ ఆమ్టే'ను ఆత్మీయంగా 'బాబా ఆమ్టే' అనే అందరూ సంబోధిస్తారు. వారి శ్రీమతి 'సాధన'. అందరికి 'తాయీ' ... అంటే పెద్దక్కయ్య లాంటిది.

'శ్రమ్ ఆశ్రమ్ అనే ప్రయోగం కోసం ఆయన 'లా ప్రాక్టీస్'తో పాటు తన వంశ పారంపర్యమైన యావదాస్తినీ వదిలేసుకున్నారు. ఒక చిన్న 'కమ్యూన్'... అందులో ఒక మోచీ, గొడుగు రిపేరర్, కొందరు హరిజనులు ఉండేవారు. అట్టడుగు బడుగు వర్గాల కోసం సదా పోరాటం చేసే 'ఆమ్టే' ఆ రోజుల్లో 16 సంస్థలకు కార్యదర్శిగా ఉండేవారు. 'వరోరా' పట్టణంలో మున్సిపాలిటీకి ఆ రోజుల్లో ఆయన ఉపాధ్యక్షుడు. ఏ పుర ప్రముఖుడు ఆహ్వాన పత్రికలో 'బంధుమిత్రులతో రావాల్సింది' అని పిలవంగానే 'కమ్యూన్' లోని హరిజనులు, దళితుల గుంపును తీసుకొని 'దండయాత్ర' చేసేవాడు.

అది సదరు ప్రముఖులకు 'నోట్లో పచ్చి వెలక్కాయ'లా ఉండేది. ఆఖరుకు వాళ్ళు అందరినీ సాదరంగా స్వాగతించడమో, నోరు మూసుకోవడమో చేసేవారు.

కుష్టు రోగిని ఇంటికి తీసుకొచ్చిన గొప్ప మనుసు

ఒక కుండపోత వర్షపు రాత్రి ఆమ్టే వస్తుంటే మధ్యలో ఒక కుష్టురోగి కన్పించాడు. ముక్కు ఉండే చోట రెండు భయంకరమైన రంధ్రాలు, పీక్కుపోయిన కళ్ళు, ఒళ్ళంతా చీము నెత్తురు చిందిస్తున్న పుండ్లు, భయపడి ఇంటికి పరిగెత్తుకు వచ్చిన ఆమ్టే రాత్రంతా నిద్రపోలేదు. తీవ్రంగా ఆలోచించాడు. 'ఆ భయంకరమైన వ్యాధి నాకే వస్తే?' ఎంతో కలవరపడి పోయి ఆఖర్న ఓ ఆలోచన కొచ్చాడు. ఉదయించే సూర్యుడి తొలి



సతీమణితో ఆమ్టే



బాబా ఆమ్టేకు లభించిన
జాతీయ అంతర్జాతీయ సన్మానాలు / బిరుదులు

డామియన్ - డట్టన్ అవార్డ్ (యుఎస్ఎ - 1983), రామన్ మెగసెసె అవార్డ్ ఫర్ పబ్లిక్ సర్వీస్ (ఫిలిప్పైన్స్ - 1985), యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ ప్రైజ్ (1988), ఇంటర్నేషనల్ జిరాఫ్ అవార్డు (యుఎస్ఎ 1989), ది టెంపుల్టన్ ప్రైజ్ (యుఎస్ఎ- 1990). గ్లోబల్ 500 'యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్ మెంట్ ప్రోగ్రాం (యుఎన్ఇపి)' 1991, ది రైట్ లైవ్లీ హుడ్ అవార్డ్ (స్వీడన్ 1991).

భారత ప్రభుత్వం నుంచి పొందినవి. పద్మశ్రీ (1971), పద్మభూషణ్ (1986), వెల్ఫేర్ ఆఫ్ ది డిజేబుల్డ్ (1986), గాంధి పీస్ ప్రైజ్ (1999), డా॥ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు ఫర్ సోషల్ చేంజ్ (1999). విశిష్ట బిరుదులు: డిలిట్ (1980)- కృషిరత్న (1981), దేశికోత్తమ్ (శాంతినికేతన్ - 1988), ఇతరములు: దళిత మిత్ర అవార్డు (1974), రాష్ట్రీయ భూషణ్ (1978), జమ్నాలాల్ బజాజ్ అవార్డ్ (1979), ఎన్.డి దివాన్ అవార్డ్ (1980), రామ్‌శాస్త్రి అవార్డు (1983), ఇందిరాగాంధి మెమోరియల్ అవార్డ్ (1985), రాజారామ్ మోహన్ రాయ్ అవార్డు (1985), ఫాదర్ మాషియో ప్లాటినమ్ జుబిలీ అవార్డు (1987), జి.డి. బిర్లా ఇంటర్నేషనల్ అవార్డు (1988), ఆదివాసి సేవక్ అవార్డు (1991), దివాలి బేన్ మోహన్ లాల్ మెహ్తా అవార్డు (1998), ఎఫ్ఐసిసిఐ అవార్డు (1988), ఆదివాసి సేవక్ పురస్కార్ (1998), సత్‌పాల్ మిత్తల్ అవార్డు (1998), జస్టిస్ కే. యస్. హెగ్డే అవార్డు / బాయా కర్వే అవార్డ్/ సావిత్రి బాయి పులే అవార్డు (1998) ఇంకా ఎన్నెన్నో...



పసిడి వెలుగుల్లో ఆయన భావాలతో భార్య 'సాధన' కూడా ఏకీభవించింది. అంతే! తెల్లవారుతూనే 'కుష్టురోగి'ని ఎత్తుకొని ఇంటికి తీసుకొచ్చాడు. పుండ్లూ గాయాలూ కడిగి మందులు ఇచ్చారు. ఆ సేవా తత్పరతా భావాలకు సాక్షాత్తు మహాత్మాగాంధీ అంతటివాడు ఆయన్ను 'అభయ్ సాధక్' అని మెచ్చుకున్నా ఇంటి వాళ్ళు 'ఠాట్' అని భీష్మించుకు కూర్చున్నారు.

'ఆనందవన్' ఇలా ఏర్పడింది

ఒక ముసలి ఆవు, కుక్క కమ్యూన్‌లోని పిడికెడు మంది... భార్య సాధన, ఇద్దరు చిన్న పిల్లలను ఎత్తుకొని 'బాబా' ఇల్లు వదిలేసి ఊరవతల మకాం వేశారు. చిన్న గుడిసె నిర్మాణం జరిగింది. అక్కడ కొట్టేసిన మొట్ట మొదటి చెట్టున్న చోట నేటికీ ఒక 'స్మారక శిల' నిలిచి ఉంది. చుట్టూ బీడు నేల. పులులూ, చిరుతలూ, ఎలుగుబంట్లూ తోడేళ్ళ లాంటి క్రూరమృగాలు. ఇప్పుడు 'గుడిసె' నిల్చున్న చోట యావత్ విశ్వం ఆశ్చర్యపోయి విస్ఫారిత నేత్రాలతో చూసే 'ఆనంద వన్' తయారైంది.

ఆరు దశకాల శ్రమకు నిదర్శనంగా 'ఆనంద్ వన్'లో నేడు 3500 మంది రోగులు, పునరావాసం పొందిన కుష్టువ్యాధిగ్రస్తులతో పాటు అత్యంత ఆధునికమైన 'ఆసుపత్రి సముదాయం', ఆర్ట్స్, సైన్స్, కామర్స్, వ్యవసాయ కళాశాల, మూగ - చెవిటి విద్యార్థుల కోసం పాఠశాల భవంతులు, వడ్రంగం, ఎలక్ట్రికల్, కార్పెట్ నిర్మాణం, హ్యాండ్‌లూమ్ - పవర్ లూమ్,





ఆటోమొబైల్ రిపేర్ సంస్థ, ప్రింటింగ్ ప్రెస్, వృత్తి విద్య సంస్థలూ, పాల ఉత్పత్తి కేంద్రం, ఆసియా ఖండంలో అతి పెద్దదైన 'గోబర్‌గ్యాస్ ప్లాంట్', అనాథ గృహాలు, అంధ విద్యార్థుల శిక్షణా సంస్థలు, చిన్న పిల్లల కోసం, సీనియర్ సిటిజన్స్ కోసం 'గోకుల్', 'ఉత్తరాయణ్' అనే వసతి గృహాల సముదాయం, పౌల్ట్రీ, హార్టికల్చర్... ఒకటా రెండా! బహుశా పెట్రోల్, కిరోసిన్, సిమెంట్ ఉక్కు తప్ప మిగతాదంతా చేతివేళ్ళు లేని కుష్ఠురోగులే నిర్మాణం చేసిన అత్యంత ఆధునికమైన ఆనందనగరి 'ఆనంద్ వన్' నేడు ప్రపంచం ముందుంది.

ఆ మధ్య 'నర్మదా బచావ్' - 'భారత్ జోడో అభియాన్' లాంటి యువత పాల్గొన్న కార్యక్రమాల్లో క్షణం తీరికలేని 'బాబా ఆమ్టే' నేడు 94 సంవత్సరాల చిర తరుణుడు. 'బ్లడ్ క్యాన్సర్'తో శరీరం సహకరించకున్నా, ప్రతి సాయంత్రం ప్రత్యేకంగా నిర్మించిన ఇ.సి.సి. లాంటి ఆధునిక తోపుడు బండిలో కాసేపు 600 ఎకరాల విశాల సామ్రాజ్యంలో పాత నేస్తాలను పలకరించడానికి ఆయన ప్రయాణం సాగిస్తారు.

అనేక శస్త్రచికిత్సలూ, ఇతరమైన రుగ్మతల వల్ల ఆయన కూర్చోలేరు. పడుకొని లేదా నిలబడే పనులు సాగించడం. ప్రస్తుతం 'ఇంటెన్సివ్ కేర్'లో కదలలేని పరిస్థితుల్లో ఉన్నా 'బాబా ఆమ్టే' పెదాలపై చిరునవ్వు చెరగలేదు. షేక్‌హ్యాండ్‌లోని పట్టు, బలం తగ్గలేదు. ఆరోగ్య కారణాల వల్ల ఎవరూ ఆయనను పలకరించలేరు.

అశోక్‌వన్(1957), సోమనాథ్(1967), నాగేపల్లి (1973), హేమల కసా(1973) లాంటి 'లోక్ బిరాదరీ ప్రకల్ప్'లు అద్భుతంగా పని చేస్తున్నాయి.

పెద్దల బాటలోనే పిల్లలు

పెద్దబ్బాయి డా. వికాస్ ఆమ్టే, కోడలు డా॥ భారతీ ఆమ్టే 'వరోరా'లోని 'ఆనంద్ వన్' పనులు చూస్తూ ఉంటారు. చిన్నబ్బాయి డా॥ ప్రకాశ్ ఆమ్టే ఆయన సతీమణి డా॥ మందాకినీ ఆమ్టే, మనువడు డా॥ దిగంత్ ఆమ్టే- అతడి సహచరి డా॥ అనఘా ఆమ్టే 'హేమల్ కసా' లోని ఆదివాసీయుల ఆసుపత్రితో పాటు అక్కడి చిన్న జంతు ప్రదర్శనశాల ఇత్యాదులు చూస్తూ ఉంటారు.

తల్లిదండ్రుల సేవా తత్పరత పిల్లల్లోనూ అంతే సజీవంగా బలీయంగా రూపు దిద్దుకోవడం ఒక అరుదైన విషయం. చిరుతలూ, ఎలుగబంట్లూ తోడేళ్ళూ, మొసళ్ళూ విష సర్పాలూ, దజనుకు పైగా కుక్కలూ, కోతులూ, పక్షులతో అన్యోన్యంగా, మిత్రుల్లా కలిసి మసలుకునే వింత 'హేమల్‌కసా'ది. హాల్లో, ఊయల మీద చిరుతతో చెట్టా పట్టాలేసుకునే డా॥ ప్రకాశ్ ఆయన మనవడు 'అర్ణవ్' ల ముచ్చట మళ్ళీ ఎప్పుడైనా తీరిగ్గా ముచ్చటిస్తాను.

పాతిక సంవత్సరాల క్రితం స్నేహాన్ని అంతే ఆత్మీయంగా పంచే అరుదైన మహా మానవులతో అంతో ఇంతో ఆత్మీయత కలిగి ఉండటం అనే ఆనందం కన్నా- తోటి మానవుడిని మానవతతో దరిచేరి 'అయ్యో' అనకుండా... 'వేళ్ళు లేని నీవు పదివేళ్ళున్న మా కన్నా వేయి రేట్లు నయం నాయనా' అని ఆదరించడం నేర్చుకొనేంత వరకు మన లాంటి మామూలు మనుష్యులం కేవలం డిగ్రీలు చూసి మురిసి పోవాల్సిందే. డిగ్రీలూ... అహం వదిలేసి మనం కూడా మానవతా, ఆత్మీయతల పలకరింపులు పలికిన నాడు విశ్వం 'ఆనదం వన్' కాదా?!

❋



ఆనంద్‌వన్‌లో తయారైన వాటికోసం కుష్ఠువ్యాధి గ్రస్తుల తయారు చేసిన సైకిల్



ఆనంద్‌వన్‌లో కుష్ఠురోగుల ఆస్పత్రి

కథ

వూళ్ల విశ్వనాథ స్వామి

దండోరా!

ఆ రోజు గురవయ్య మాష్టారు ఇంట్లో బట్టలు వేసుకుంటుంటే 'బాబుగారు' అని అతని ముందు నిల్చున్నాడు.
సన్నగా, నల్లగా, పండు జుట్టుతో ఉన్న గురవయ్య మాష్టారును చూసి రంగడు ఒక్క క్షణం మౌనం వహించాడు.
"చిన్న దొర కొడుకులు నా కొడుకును కొట్టి చంపుతున్నారు బాబు. రక్షించండి" అన్నాడు ఏడుస్తూ.
అతని కళ్లంట నీళ్లు కారుతున్నాయి. మనిషి చిక్కి నిద్రలేని వాడిలా ఉన్నాడు. జుట్టు చెదిరింది. కళ్లు లోతుకు పోయాయి.
'ఎందుకు కొడుతున్నారు?' అని బయటకు వచ్చి అతని ఎదురుగా నిల్చున్నాడు గురవయ్య మాష్టారు.
"ఆడు చెరువులో దిగి నీళ్లు తాగుతుంటే పట్టుకున్నారు"
"అయితే మాత్రం కట్టేసి కొట్టాలా? పద... వెళదాం!" అంటూ గురవయ్య మాష్టారు ముందుకు నడిచారు.

పాలమెట్ట అన్న ఊరు శ్రీకాకుళం వెళ్లే తారు రోడ్డు పక్కన రెండు కిలో మీటర్ల దూరంలో ఉంది. ఊరుకు వెళ్లే దారిలో పచ్చని పంట పొలాలు, ఆకుపచ్చని చెట్లు కన్పిస్తాయి.

గిరీశం మాష్టారు ఆ ఊరు హైస్కూలులో లెక్కల మాష్టారుగా బదిలీ అయి వచ్చారు. అప్పుడు అతనితో పని చేస్తున్న గురవయ్య మాష్టారు దగ్గర ఆ ఊరు విషయాలు తెలుసుకున్నారు.

ఇద్దరూ కలిసి ఆ ఊరు అంతా సర్వే చేశారు. ఊరుకు ముందు చాకలి వీధి ఉంది. పది వరకు చాకలి వాళ్ళ ఇండ్లు ఉన్నాయి. తర్వాత నాయుడు వీధి. నాయుడు వీధిలో అన్నీ మేడలే!

అంతా తాగునీటికి ఊరిలో ఉన్న రెండు చెరువులపై ఆధారపడుతున్నారు. ఊరి మధ్యలో పెద్ద చెరువు ఉంది. మరో చెరువు ఊరి చివరిలో ఉంది. దానిని చిన్న చెరువు అంటారు.

పెద్ద చెరువు నీళ్లు ఊరిలో అందరూ తాగుతారు. ఆ చెరువులో స్నానం చేయరు.

చిన్న చెరువులే స్నానాలు చేయడానికి పశువులకు నీళ్ళు పెట్టడానికి వాడుకుంటారు.

ఆ ఊరి మధ్యన రామాలయం ఉంది.

ఓ ఆయుర్వేద హాస్పిటల్ ఉంది. దానికి ఒక డాక్టరు కూడా ఉన్నాడు. ఆ ఊరికి చిన్న దొర, పెద్ద దొర పెద్ద మనుషులు.

చిన్న దొరకు యాభై ఎకరాల పల్లపు భూమి ఉంది. నలుగురు పాలేర్లు ఇద్దరు పెళ్లాలు ఉన్నారు. ఆయనను చూస్తే ఆ ఊరులో చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ దడుచుకుంటారు. ఆయనకు ఉన్న ఇద్దరు కొడుకులను చూస్తే పిల్లలు నిక్కరు తడుపుకుంటారు. ఆ చుట్టూ ఉన్న గ్రామాలలో ఆయన చెప్పినదే వేదం.

పెద్ద దొర మాత్రం ఊరు వాళ్లతో కలిసి పోతాడు. ఖద్దరు పంచె, లాల్చీతో నిరాడంబరంగా ఉంటాడు. ఒకసారి యం.ఎల్.ఏగా గెలిచి ఆ ఊరికి హైస్కూలు తెప్పించాడని అంటారు.

***

అప్పుడే స్కూలు బెల్ కొట్టారు.

"ఇందు మూలంగా తెలియ పరిచేది ఏమనగా! ఈ ఏలా పంచాయతి ఆఫీసు దగ్గర మచూసి టీకాలు వేస్తారు. అందరూ రండీ!"అని దండోరా వినిపించింది.

దండోరాడి పేరు రంగడు. అతను లావుగా, పొడవుగా ఉంటాడు. పెద్దగా పెరిగిన జుట్టు, గుబురు మీసాలతో భయంకరంగా కన్పిస్తాడు. కండలు తిరిగిన శరీరం, బుగ్గ అంతా ఆవరించిన చెంపలు.

ఊరి ఆడవాళ్లు తమ పిల్లలను చంకలలో పెట్టుకొని అన్నం తినకపోతే, "దండోరోణ్ణి పిలుస్తాను" అంటే చాలు ఆ పిల్లలు ఒక్క క్షణంలోనే తినేస్తారు.

దండోరోడు ఆ రోజు మధ్యాహ్నం ఇంటికి వెళ్ళి, మళ్ళీ పరిగెట్టుకుంటూ గురవయ్య మాష్టారు దగ్గరకు వచ్చాడు.

గురవయ్య మాష్టారు ఆ ఊరి పేదవాళ్ళందరికి ఏదైనా సహాయం కావాలన్నా... అప్లికేషన్ పెట్టాలన్నా సాయం చేస్తుంటాడు.

ఆ రోజు గురవయ్య మాష్టారు ఇంట్లో బట్టలు వేసుకుంటుంటే 'బాబుగారు' అని అతని ముందు నిల్చున్నాడు.

సన్నగా, నల్లగా, పండు జుట్టుతో ఉన్న గురవయ్య మాష్టారును చూసి రంగడు ఒక్క క్షణం మౌనం వహించాడు.

"చిన్న దొర కొడుకులు నా కొడుకును కొట్టి చంపుతున్నారు బాబు. రక్షించండి" అన్నాడు ఏడుస్తూ.

అతని కళ్లంట నీళ్లు కారుతున్నాయి. మనిషి చిక్కి నిద్రలేని వాడిలా ఉన్నాడు. జుట్టు చెదిరింది. కళ్లు లోతుకు పోయాయి.

'ఎందుకు కొడుతున్నారు?' అని బయటకు వచ్చి అతని ఎదురుగా నిల్చున్నాడు గురవయ్య మాష్టారు.

"ఆడు చెరువులో దిగి నీళ్లు తాగుతుంటే పట్టుకున్నారు"

"అయితే మాత్రం కట్టేసి కొట్టాలా? పద... వెళదాం!" అంటూ గురవయ్య మాష్టారు ముందుకు నడిచారు.

అప్పుడు సమయం పన్నెండు దాటింది. ఎండ మండిపోతున్నది.

ఇద్దరూ వెళ్లే సరికి చింపిరి జుట్టుతో, కళ్లంట నీళ్లు కారుతున్న రంగడు కొడుకు ఆ వాకిట ఉన్న కర్రకు కట్టి ఉన్నాడు. వాణ్ణి కొట్టిన దెబ్బలకు చర్మం ఎర్రగా ఉంది. నడుముకు చిరిగిన నిక్కరు ఉంది.

సుమారు పది మంది చిన్న పిల్లలు, ఆడవాళ్లు అదో వింతగా నిల్చున్నారు అక్కడ.

పొట్టిగా, నల్లగా ఉన్న చిన్న దొర కొడుకు పేపరు చదువుతూ కుర్చీలో కూర్చున్నాడు.

దండోరోడు పరిగెట్టుకుంటూ వెళ్ళి అతని కాళ్ళు పట్టుకున్నాడు,

"బాబుగారు! నా కొడుకుని ఇడిచి పెట్టండి" అని వేడుకున్నాడు.

"ఏం మీ అందరికి కొవ్వు ఎక్కిందా! ఆ చెరువులో స్నానం చెయొద్దని... నీళ్లు తాగొద్దని ఎన్ని సార్లు చెప్పాల? అది నేను తవ్వించిన చెరువు" అన్నాడు.

"చూడండి! పాత రోజులు పోయాయి. ఆడిని రెండు గంటలలో పంపకపోతే ఏం జరుగుతుందో!" అన్నాడు గురవయ్య మాష్టారు.

"తెల్లారితే మా తిండి తినకపోతే మీకు రోజు గడవదు. నాతో కబుర్లు చెప్పక" అన్నాడు అతను.

"అయితే ఇడిచి పెట్టరా!"

అయినా జవాబు రాలేదు

ఇద్దరూ మౌనంగా ఇంటికి వచ్చేశారు.

ఊళ్లో చిన్న దొర, పెద్ద దొర లేరు. ఊరంతా టెన్షన్‌లో ఉంది. అప్పటికే అందరికి ఆ వార్త తెలిసి దండోరోడి ఇంటి ముందు గుమిగూడారు. పొలంలో పని చేస్తున్న వాళ్లు తమ పనులు విడిచి వచ్చారు.

గిరీశం మాష్టారు కూడా గురవయ్య మాష్టారు దగ్గరకు వెళ్లాడు.

దండోరోడి పెళ్లాం రోడ్డు ముందు కూర్చుని ఏడుస్తోంది.

"చెరువులో దిగితే ఇంత శిక్ష వెయ్యాలా!? రేపటి నుండి మీరందరూ ఆ దొరల ఇంటికి పనికి వెళ్ళడం మానేయండి" అన్నాడు గురవయ్య మాష్టారు.

ఆ ఇంటి ముందు ఉన్న రేగు చెట్టు దగ్గర ఇద్దరూ కూర్చున్నారు. చెట్టు కొమ్మలు గాలికి మెల్లగా కదులుతున్నాయి. ఊళ్లో ప్రతి ఇంట్లో ఉన్న వాళ్లలో టెన్షన్ పెరుగుతోంది. ఆ విషయం పక్క ఊరికి తెలియకుండా జాగ్రత్త పడ్డారు కొందరు.

ఆ రోజు రంగడు, రంగడి పెళ్లాం అసలు వంట చేయలేదు. ఒక రాత్రి గడిచింది.

ఎవరూ పనికి రాకపోవడం వలన పెద్ద ఇంటి ఆడవాళ్ళు నీళ్ల బిందెలతో చెరువు దగ్గరకు వస్తున్నారు.

దండోరోడి కొడుకు అంత వరకు చిన్న దొర ఇంటి ముందే కట్టేసి ఉన్నాడు. ఏం జరుగుతుందోనని అందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కూర్చున్నారు.

***

అలాంటి సంఘటనలు ఆ ఊరికి కొత్తకాదు. పక్క ఊరికి వెళ్ళిన చిన్న దొర, పెద్ద దొర ఉదయం పది తర్వాత ఊరిలో అడుగుపెట్టారు.

దండోరోడి కొడుకు ఒక రోజు తిండి లేక సొమ్మసిల్లి పోయాడు.

పెద్ద దొర ముందు తన గోడు చెప్పుకుంటే మంచిదని దండోరోడి పెళ్లాం మిగిలిన ఇద్దరు పిల్లలను పట్టుకొని బయలు దేరింది.

"మన పెదరాజును ఇలాగే ఈ దొర చంపేశాడు సార్!" అన్నారు గురవయ్య మాష్టారు.

"పెద్దరాజు ఎవరు?" అని అడిగాడు

"ఆళ్లు రెండు రోజుల పాటు కట్టి ఉంచుతామన్నారు. ఇప్పటికి ఒక రోజు అయ్యింది"
"అంటే వీళ్ళు చేసేది పక్క గ్రామాలకి తెలీదన్న ధీమా అన్న మాట"
ఆ మాటకు దండోరోడు గబగబా ఇంటిలోకి దూరాడు. తిరిగి బయటకు వచ్చే సరికి అతని చేతిలో డప్పు, మరో చేతిలో కర్ర ఉన్నాయి.
"చూడండీ! ఏంటి చేస్తానో" అంటూ బయలు దేరాడు.
గురవయ్య మాష్టారు, గిరీశం మాష్టారు, దండోరోడి పెళ్లాం ఒక్కసారే లేచి నిలబడ్డారు.
దండోరోడు పరిగెట్టుకుంటూ రోడ్డు మీదకు వచ్చి...
"ఇందు మూలంగా అందరికి తెలియపరచవలసింది ఏమిటంటే చిన్న దొర నా కొడుకును కట్టి చంపుతున్నాడయ్యో! అందరూ వచ్చి కాపాడండీ" అని గట్టిగా అరుస్తూ వీధిలోకి పరిగెట్టాడు.

గిరీశం మాష్టారు.

"అది జరిగి ఇరవై సంవత్సరాలు అయింది. మా చిన్నాన్న కొడుకు పెద్దరాజు. ఈ ఊరిలో పనికోసం వచ్చి చిన్న దొర ఇంటిలో పనికి చేరాడు. చిన్న దొర చెల్లెలు మొగుడుతో తగువు పెట్టుకొని అన్న ఇంటిలో ఉండేది. అది పెద్దరాజుని లొంగదీసుకుంది. ఇద్దరూ కలిసి చాటుమాటుగా తిరిగే వారు. ఒక రోజు ఇద్దరూ చిన్న దొర కంట్లో పడ్డారు. అంతే! మర్నాడు పెద్దరాజు శవం ఏటి కాలువలో తేలింది. అందరూ కళ్ళు తేలేశారు. ఆడు ఎలా చచ్చాడో పోలీసులకు తెలియకుండా దహనం చేసేశారు"

"మరి వాడు చేసింది తప్పు కదా!' అన్నాడు గిరీశం.

"తప్పేలేండి. మన చిన్న దొర ఈ ఊరులో ఏ ఆడదాన్నీ విడిచి పెట్టాడు గనుక!! చాకలి చిట్టి, పంతులమ్మలు ఇద్దరు, ఇంకా చెప్పాలంటే...!" అన్నాడు గురవయ్య మాష్టారు.

దండోరోడు తల వంచుకొని అందరి మాటలు వింటున్నాడు గాని పెదవి విప్పలేదు. ఒక్క రోజులో అతని ముఖం మారిపోయింది.

అతని భార్య పరిస్థితి మరి అధ్వానంగా ఉంది. ఆమె ముందు రోజు నుండి అన్నం ముట్టడం లేదు. జుట్టు ముడి వేసుకోలేదు. మిగతా ఇద్దరు పిల్లల ముఖాలు పీక్కుపోయి ఉన్నాయి.

ఇద్దరు పిల్లలను పట్టుకొని పెద్ద దొర ఇంటికి వెళ్ళింది.

పెద్ద దొర, చిన్న దొర వచ్చి రెండు గంటలు అయ్యింది. వాళ్ళు ఇద్దరూ వాకిట్లో రెండు కుర్చీలు వేసుకొని టీవీ చూస్తున్నారు.

దండోరోడి కొడుకు ముఖం వాడి ఉంది. మంచినీళ్లు కూడా ఇవ్వకపోవడం వలన పెదాలు నాలుకతో తడుపుకుంటున్నాడు.

"బాబు! నా కొడుకుని ఇడిచి పెట్టండి" అని దండోరోడి పెళ్లాం ఏడుస్తూ దొరల ముందు నిలబడింది. తుపాను దెబ్బకు ఇల్లు కోల్పోయిన అనాథలా ఉంది ఆమె.

చిన్న దొర ఏమి సమాధానం చెప్పలేదు. పెద్ద దొర మాత్రం "మీరందరూ పనికి వెళ్ళండి. ఆ గురవయ్యను పిలవండి" అన్నాడు.

ఆమె ఇంటికి వచ్చి గురవయ్య మాష్టారుకు చెప్పింది ఆ విషయం.

"మీరు వెళ్లకండి మాష్టారు! మనం పోలీసు రిపోర్టు ఇద్దాం" అన్నాడు గిరీశం మాష్టారు.

"అదీ లాభం లేదు" అన్నాడు గురవయ్య.

"ఆళ్లు రెండు రోజుల పాటు కట్టి ఉంచుతామన్నారు. ఇప్పటికి ఒక రోజు అయ్యింది"

"అంటే వీళ్ళు చేసేది పక్క గ్రామాలకి తెలీదన్న ధీమా అన్న మాట"

ఆ మాటకు దండోరోడు గబగబా ఇంటిలోకి దూరాడు. తిరిగి బయటకు వచ్చే సరికి అతని చేతిలో దప్పు, మరో చేతిలో కర్ర ఉన్నాయి.

"చూడండీ! ఏంటి చేస్తానో" అంటూ బయలు దేరాడు.

గురవయ్య మాష్టారు, గిరీశం మాష్టారు, దండోరోడి పెళ్లాం ఒక్కసారే లేచి నిలబడ్డారు.

దండోరోడు పరిగెట్టుకుంటూ రోడ్డు మీదకు వచ్చి...

"ఇందు మూలంగా అందరికి తెలియపరచవలసింది ఏమిటంటే చిన్న దొర నా కొడుకును కట్టి చంపుతున్నాడయ్యో! అందరూ వచ్చి కాపాడండీ" అని గట్టిగా అరుస్తూ వీధిలోకి పరిగెట్టాడు.

దండోరోడు రోడ్లు అన్నీ తిరుగుతూ దండోరా వేస్తున్నాడు. ఆ హఠాత్ పరిణామానికి ఊరంతా ఇళ్ళ బయటకు వచ్చారు. అంత వరకు ఏం జరుగుతుందో అని చూస్తున్న వారి ముఖాలలో ఆశ్చర్యం నిండింది. కొందరు నవ్వుతున్నారు.

మరి కొందరు వారి వెంట పరుగెత్తుతున్నారు.

దండోరోడు పరుగెట్టుకుంటూ అరుస్తూ పక్క ఊరు వెళ్ళి దండోరా వేశాడు.

అంతే! మరో అరగంటలో అతని కొడుకు అతని ఇంటి ముందున్నాడు.

చిక్కి శల్యమైన కుర్రవాడికి ఆ వీధిలోని ఆడవాళ్ళు దప్పిక తీర్చారు. అప్పటికిగాని వాడి వ్యధ తీరలేదు.

❋

డా॥ జె.పి.వైద్య

కంచు గొంతు కామెడీ గీతాల 'స్వర్ణలత'

'మాయాబజార్'లో ఎన్టీఆర్, సావిత్రి

ఒక విరుపు, ఒక మెలికె, ఒక వక్రోక్తి, ఒక హాస్యపు పలుకు సహృదయుల హృదయాలను చలింప చేస్తాయి. కదిలి పోయేలా చేస్తాయి. ముసి ముసి నవ్వులతో జీవితాన్ని 'కాసేపైతేనేం' ఆనందకందోళిత మనస్కులుగా చేసి పారేస్తుంది హాస్యం.

ఈ 'ఆల్టా ఫాల్టా రీమిక్స్ లొల్లి సంగీతం' రోజుల్లో సంగీతంతో పాటు హాస్యం కూడా కాస్తంత వెకిలి వేషాలు వేయసాగిందని సహృదయులైన రసికులు కూడా అంగీకరిస్తారనే భావిస్తాను.

హాస్య సంక్షోభం వచ్చినట్టు ప్రతి సన్నివేశము కౄరంగా, యాంత్రికంగా, బలవంతంగా నవ్వాలని 'ఆర్డర్' వేసినట్టు అనిపిస్తుంది.

'మార్నింగ్ వాక్' చేసేవాళ్ళు ఒక చోట గుమిగూడి బలవంతంగా 'హోహ్హోహ్హో' అని నవ్వుకోవటం లాంటిదే ఈ ప్రక్రియ కూడా.

హాస్యం మనసులోంచి రావాలి... అప్పుడు పెదవులు వద్దన్నా సుతారంగా విచ్చుకొని నవ్వుతాయి. అప్పుడప్పుడు ముసిముసిగా.. అప్పుడప్పుడు 'ఫకాల్'మని!

సాధారణంగా హాస్యం నవ్వు పుట్టించలేనప్పుడు 'జుగుప్స' కలిగించే ప్రమాదం ఉన్నది సుమా!

విశ్వనాథ వారు 'వాదనను వ్యర్థము చేయుటకు హాస్యము కంటే నధికమైన యాయుధము లేదు' అని 'నందోరాజా భవిష్యతి'లో పేర్కొన్నారు.

'ఇంట యెర్కన్న సుస్తి యొక్కింత జేయ
అసలు ఇంటి కింజక్క నీయాలి యనును
అంత ఓ ఘుడియన్నర కా గృహమ్ము
అమర కైలాసగిరి క్రింద అప్పడమ్ము' అని వూరికే అనలేదు పెద్దోళ్ళు.

మన తెలుగు జిలుగుల వెండి తెర మీద 'ఆ రోజుల' నుండి 'ఈ రోజుల' వరకు హాస్యనటులకు కరువులేదు.

ఏవూరి రామకోటి, చదలవాడ కుటుంబరావు దగ్గర్నించి - రేలంగి, రమణారెడ్డి, చలం, బాలకృష్ణ, టి.ఆర్. రామచంద్రన్, కంచి నరసింహారావు, బొడ్డపాటి, చిడతల అప్పారావు, రావి కొండల రావు, రాజబాబు, అల్లు రామలింగయ్య నుంచి నేటి అలీ, బ్రహ్మానందం, వేణుమాధవ్, నారాయణ, నరేష్, కోట శ్రీనివాస్, బాబూమోహన్, రాజేంద్ర ప్రసాద్ (హీరో), సునీల్, ధర్మవరపు... ఇలా ఎందరో!

రావి కొండల రావు, వారి సతీమణి 'రాధాకుమారి' దాదాపు వంద సినిమాల్లో విడివిడిగా నటించినా కలిసి పాతిక చిత్రాల్లో నవ్వులందించారు.

తమిళంలో ఆ గౌరవం ఎన్.ఎస్. కృష్ణన్, టి.ఏ. మధురంకు దక్కింది. రాజబాబు, రమాప్రభ, కాంబినేషన్‌లోనూ డజన్ల కొద్దీ నవ్వుల జల్లులు కురిశాయి వెండితెర మీద.

తెలుగు సినీ దునియాలో హాస్యం గురించి ఇంకా విపులంగా తర్వాత ముచ్చటించుకుందాం.

కాని జంధ్యాలనూ, బాపునూ తలచుకోనిది తెలుగు చిత్ర సీమలో 'హాస్యం' మొరాయించదూ?

'ముత్యాల ముగ్గు'లోని 'ఆకాశంలో మద్దరైనట్టు లేదూ?'- 'కాలుకెంత, చేతి కెంత? రెంటి కెంత? హోలు మొత్తం మీద కన్సీషనేమైనా ఉందా?' లాంటి ఎవర్ గ్రీన్ 'రికార్డ్ కామెడీ' సృష్టించిన 'రావుగోపాల రావు' - 'మాడా' సృష్టికర్త 'బాపు - రమణ'ను ఏ తెలుగు గుండె మరచిపోతుందనీ? అయితే, ఈ పూట మన ముచ్చట్లు అవి కావు!

రేలంగి-గిరిజ, రేలంగి - సూర్యకాంతం, రమణా రెడ్డి - సంధ్య, పద్మనాభం - శారద లాంటి హాస్య జంటలు తెలుగు వెండి తెర మీద హాస్యం చిలకరించినప్పుడు గాత్రం చేసిన వాళ్ళను తలచుకోవాలా? లేదా?

ఆ తరం వాళ్ళకు ఇంకా జ్ఞాపకం ఉండే ఉంటుంది.

'శ్రీ కృష్ణార్జున యుద్ధం'లో హాస్య గీతం.
'అంచెలంచెలు కాని మోక్షము
చాలా కష్టమే భామినీ...
కష్టమైనను - ఇష్టమేనని

ఆ తరం వాళ్ళకు ఇంకా జ్ఞాపకం ఉండే ఉంటుంది.
'శ్రీ కృష్ణార్జున యుద్ధం'లో హాస్య గీతం.
'అంచెలంచెలు కాని మోక్షము
చాలా కష్టమే భామినీ...
కష్టమైనను - ఇష్టమేనని
కోరి చేరితి చినముని'...
పెండ్యాల సంగీతంలో ఆ గీతంలో 'ఝుట్కాలు' తింటూ చెంగు చెంగున గంతులేస్తూ అద్భుతంగా నటించిన 'అల్లు రామలింగయ్య'ను ఎవరు - ఎందుకు - ఎలా మరచిపోగలరనీ?
రేలంగి 'కాశీకి పోయాను రామా హరి' జ్ఞాపకం ఉంది కదూ? అందులో కంచులాగా ఖంగుమని మోగిన కంఠం 'స్వర్ణలత' ది. 'ముత్యాల ముగ్గు'లో న భూతో న భవిష్యత్ గా నటించి అమరులైన 'అల్లు' అలనాటి చిత్రగీతంలో స్వర్ణలతతో గానం చేసినాయన బి. గోపాలం.

కోరి చేరితి చినముని'...

పెండ్యాల సంగీతంలో ఆ గీతంలో 'ఝుట్కాలు' తింటూ చెంగు చెంగున గంతులేస్తూ అద్భుతంగా నటించిన 'అల్లు రామలింగయ్య'ను ఎవరు - ఎందుకు - ఎలా మరచిపోగలరనీ?

రేలంగి 'కాశీకి పోయాను రామా హరి' జ్ఞాపకం ఉంది కదూ? అందులో కంచులాగా ఖంగుమని మోగిన కంఠం 'స్వర్ణలత' ది. 'ముత్యాల ముగ్గు'లో న భూతో న భవిష్యత్ గా నటించి అమరులైన 'అల్లు' అలనాటి చిత్రగీతంలో స్వర్ణలతతో గానం చేసినాయన బి. గోపాలం.

స్వర్ణలత కంఠం ప్రత్యేకత అదే!

'కంచులా ఖంగుమని మోటినట్టు మోగటం'...

తెలుగులోనే కాదు, ఉత్తరాదిన హిందీలోనూ హాస్య సన్నివేశాల్లో 'హాస్య రసభరితమైన గీతాలను' ప్రవేశ పెట్టే ఆనవాయితీ ఉంది. రఫీ, కిషోర్, మన్నాడే, ఆశా, గీతాదత్‌లు ఎన్నో 'హాస్యరస గుళికల టానిక్'లను అందించిన వాళ్ళే హిందీ సినీ సృష్టిలో.

ఆశా, గీతాల గొంతులో హస్కీనెస్, మత్తు, ... పొగరు, కవ్వింపులు ఉన్నా 'స్వర్ణలత' ఒక ఆకు ఎక్కువే చదివేసినట్టు గొంతులో కాస్తంత గడుగ్గాయి తనంతో పాటు -గయ్యాళి తనాన్ని పిండి నింపారు. అన్న మాటను మనం గర్వంగా భావించుకోవాలి.

-"నాకు హాస్య రస గీతాలు పాడడం ఇష్టం. అవకాశం వస్తే అన్ని రకాల గీతాలు గానం చేయగలను' అని స్వర్ణలత ఎంతో ఆత్మవిశ్వాసంతో చెప్పారు. కాని, ఆమెకు ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించి పెట్టినవి హాస్యగీతాలే. అనేక భాషల్లో 500కు పైగా పాడిన గీతాల్లో కొన్ని హాస్య గీతాలను తలచుకుందాం.

❖ రంజు రంజు రంజు భలే రాంచిలుక 'ఆత్మబలం'

❖ డివ్వి డివ్వి డివ్విట్టం (దాగుడు మూతలు)

1950లో 'పరమానందయ్య శిష్యుల కథ'లో - తర్వాత 'మాయా రంభ'లో 'రాత్రి పగలనక నీవు'... ఇలా చిత్ర గీత లహరి సాగింది.
కాని, రిలీజైన తొలిసినిమా 'మాయా రంభ'.
విచిత్రమైన వ్యంగ్యం, పులకించి పోయే హాస్యం... కాస్త మోటుగా, కాస్త గయ్యాళి తనం సోయగాలతో ... అందువల్లే కాబోలు గంభీరమూ, మధురమూ అనే 'బ్రాండెడ్ గీతాలు' ఆవిడ చుట్టూ చేరకుండా దూరంగానే నిలిచిపోయాయి.
'కాదూ.... కూడదూ' అంటే ఇతర భావాల గీతాల లిస్ట్ కూడా ఉంది.

❖ ఏమయ్యా! రామయ్యా! (బొబ్బిలి యుద్ధం)

❖ బలె బలె బలె హిరణ్య కశిపుడరా (గురువును మించిన శిష్యుడు)

❖ తడివో తడివో (అత్తా ఒకింటి కోడలే)

❖ కొప్పు నిండా పువ్వు లేమే (జగదేకవీరుని కథ)

❖ ఓ కొంటె బావగారు...', 'కనకమా! నా మాట వినుమా' లాంటి గీతాలూ బహుళ ఆదరణ, ప్రచారం పొందిన గీతాలు.

స్వర్ణలతకు బాల్యం నుండి సంగీతం బాగా అబ్బింది. ఇంట్లో అందరూ 'సరిగమ'ల దీవానాలు. కోల్హాపూర్ రాజాగారి సంస్థానంలో పన్నెండో ఏట సంగీత కచ్చేరి సాగించి 'బంగారు పతకాన్ని' స్వంతం చేసుకున్న ప్రతిభాశాలి ఆవిడ. ఆ మాట ఆవిడ సంగీత గురువులైన 'జమాల్ గారికి' ఎంతో ఆనందాన్ని కల్గించింది.

మల్లికేశ్వరం చెట్టిగారు ఆ రోజుల్లో ఆంధ్రజ్యోతి కంపెనీ అధినేత.

హెచ్.ఎం.వి.కి పరిచయం చేసిన ఘనత వారిది.

సాలూరి హనుమంతరావు గారి సంగీత దర్శకత్వంలో హెచ్.ఎం.వీ. కోసం స్వర్ణలత గానం చేసిన గీతాలు 'కనవోయి నవయువకా'- 'కలసిపోదామోయ్ రావోయి'- 'లేపనైనా లేపలేదే రాధికా'.

తర్వాతి మెట్టు 'ఆల్ ఇండియా రేడియో'లో లలిత గీతాలు. సినిమాలో 'చరణ దాసి' కోసం పాడిన యుగళ గీతం 'నేడే కదా హాయి...'.

1950లో 'పరమానందయ్య శిష్యుల కథ'లో - తర్వాత 'మాయా రంభ'లో 'రాత్రి పగలనక నీవు'... ఇలా చిత్ర గీత లహరి సాగింది.

కాని, రిలీజైన తొలిసినిమా 'మాయా రంభ'.

విచిత్రమైన వ్యంగ్యం, పులకించి పోయే హాస్యం... కాస్త మోటుగా, కాస్త గయ్యాళి తనం సోయగాలతో ... అందువల్లే కాబోలు గంభీరమూ, మధురమూ అనే 'బ్రాండెడ్ గీతాలు' ఆవిడ చుట్టూ చేరకుండా దూరంగానే నిలిచిపోయాయి.

'కాదూ.... కూడదూ' అంటే ఇతర భావాల గీతాల లిస్ట్ కూడా ఉంది.

❖ 'రావయ్య మా ఇంటికి' (కులగోత్రాలు)

❖ 'చిట్టి పొట్టి చిన్నారి పుట్టిన రోజు' (వెలుగు నీడలు)

❖ 'గొల్లవారి వాడలోన' (కృష్ణ లీలలు)

❖ 'చిరునవ్వు చిందేటి' (మంగమ్మ శపథం)

అర్థం పర్థంలేని రణగొణ 'లొల్లి రీమిక్స్'లను 'ఓహో ! ఆహా!' అని నెత్తిన పెట్టుకొని తిరిగే, డాబుగా 'సంగీత సాధికారత' ముచ్చట్లు చెప్పే 'మహనీయులకు' చిరు విన్నపం! కాస్త ఓపిక చేసుకొని ఆ తరం సంగీతం 'దివానా'లతో దోస్తీ చేసి, జస్ట్ ఒక్కసారి 'కృష్ణార్జున యుద్ధం'లోని అంచెలంచెలు కాని మోక్షము' వినండి...! చూడండి!

అంచెలంచెలుగా 'కష్టము కాదండోయ్... ఇష్టమే నండి బాబోయ్' అంటూ 'కోరి చేరే చిన్న మునులు...లా, మంచి సంగీతాన్ని ఆస్వాదించే చక్కటి చిక్కటి మునీశ్వరుల గుంపు తయారు చేసే 'రసరమ్య గీతాల చినమునులు' చూస్తూ చూస్తూ వ్యాపించి పోరు?

❖

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.
ఫోన్ : 08732223622



తాతగారి ఆస్తిపై మనవడిగా హక్కు వుండదా?!

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు న్యాయ సంబంధమైన ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. న్యాయవాది శ్రీ జి.ఎల్.నరసింహారావు తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్.

మా తాత గారి పేరిట రెండెకరాల పొలం ఉంది. ఆయనకు ముగ్గురు కొడుకులు. ముగ్గురూ మేజర్లే. గత నలభై, యాభై సంవత్సరాల నుండి ఆ భూమి మా తాతగారి ఆధీనంలో ఉంది. రెవెన్యూ రికార్డ్‌లో కూడా అలాగే ఉంది. 1984-1986లో అనుకుంటా ...ఆ పొలాన్ని మా తాతగారు ఒక వ్యక్తికి అమ్మాదన్నారు. అయితే తెల్లకాగితం మీదో, స్టాంపు పేపరు మీదో అలా అమ్మినట్టు మా తాతయ్య, పెదనాన్న, మా నాన్న సంతకాలు చేశారంటున్నారు. అయితే అందులో మా బాబాయి సంతకం చేయనేలేదు. పైగా కొన్న వ్యక్తికి పట్టాగాని రిజిస్ట్రేషన్‌గాని చేసివ్వలేదు. మొదటి నుండి 1989 వరకు భూమి శిస్తు చెల్లించినట్టు మా వద్ద ఒరిజినల్ రసీదులు కూడా ఉన్నాయి. మొదటి నుండి 2005 వరకు ఆ భూమి మా ఆధీనంలో ఉన్నట్టు రికార్డ్సు ఉన్నాయి. మా తాతగారు 1999లో చనిపోయారు. మరి పత్రం రాసిన వ్యక్తి మరణిస్తే అతని వారసులు వచ్చి ఒప్పుకుంటేనే కదా స్థానిక సబ్ రిజిస్టార్ రిజిస్ట్రేషన్ చేయాలి. పత్రాన్ని రాసుకున్న వ్యక్తి నాలుగు నెలల్లోగా రిజిస్ట్రేషన్‌కు దాఖలు చేశారా అంటే అదీ లేదు. పట్టాదారు అయిన మా తాత అతనికి రిజిస్ట్రేషన్ చేసివ్వలేదు. కాని ఆ కొన్న వ్యక్తి ఇంకొకరికి పోయిన ఏడాది రిజిస్ట్రేషన్ చేసిచ్చినట్లు తెలిసింది. అతనికి ఆ అధికారం, హక్కులు ఉంటాయా? కొన్నవారు ఆ భూమి స్వాధీనానికి అర్హులేనా? మనవడిగా నాకు నా తాత ఆస్తిపై హక్కులే లేవంటారా. అసలు మా తాతగారి నుండి భూమి కొనేముందు ఆయన సంతానం మైనర్లా, మేజర్లా అనేది చూసుకోవాలి. లేదా ఇపుడు నా వయస్సు 25సం॥ అంటే మేజర్నే కదా. మరి స్థానిక సబ్ రిజిస్ట్రార్ చేసిన రిజిస్టర్ చెల్లుతుందా? మరి మేం కోర్టుకు వెళ్ళవచ్చా? నా సమ్మతి లేకుండా ఆ భూమిని అమ్మారని ఆ భూమిపై మాదే హక్కని చట్టపరంగా వాదించే అవకాశం ఉందా. ఇందులో జి.పి.ఎ. ప్రస్తావన లేదు. సర్! నాదొక సందేహం. ఆర్.ఓ.ఆర్ అంటే ఏమిటి? దాని ద్వారా అతను మా ప్రమేయం లేకుండా రిజిస్టర్ చేసుకోవచ్చా? అలా చేసుకుంటే ఇక నిస్సహాయంగా చూస్తుండవలసిందేనా! సర్ ఆస్తిపై వారసత్వపు హక్కు అంటే ఏమిటి? చెప్పండి సర్. 1. స్థిరాస్థికి సంబంధించిన పత్రాలను రిజిస్టర్ చేయించడం వాటిని రాసిన వ్యక్తికి మాత్రమే సాధ్యం అంటారు కదా. 2. చట్ట ప్రకారం చేస్తేనే రిజిస్ట్రేషన్ చెల్లుతుంది. చట్ట వ్యతిరేకంగా రిజిస్టర్ చేసే అధికారం ఏ సబ్ రిజిస్ట్రార్‌కు ఉండదు కదా. మరి అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్‌ను కోర్టు ద్వారా రద్దు చేసే అవకాశం ఉందా లేదా? కోర్టులో దావా వేస్తే మాకు అనుకూలంగా తీర్పు వస్తుందా దయచేసి చెప్పండి సర్. అంతేకాకుండా...1.లింక్ డాక్యుమెంట్ అంటే ఏమిటి? 2. కోర్టు నుండి భూముల విషయంలో ఒక వ్యక్తికి డిక్రీ వెలువడితే ఏమిటి దాని అర్థం! 3. అసలు కోర్టు డిక్రీ అంటే ఏమిటి? 4. సూట్ పర్మినెంట్, ఇంజక్షన్ అంటే ఏమిటి? 5. పట్టాదారు మా తాతగారు. పైగా భూమి ఆయన స్వార్జితం. ఎవరికైనా ఎప్పుడైనా అమ్ముకునే హక్కు ఆయనకు ఉంటుందా. మరి అతని కొడుకులకు, మనవళ్ళకు అసలు హక్కులు ఉంటాయా, ఉండవా? దయచేసి చెప్పండి. వుంటే ఎలాంటివి వుంటాయి?

ఎ. రాజు, సిద్ధిపేట, మెదక్.

మీ తాతగారి ఆస్తిపై మనవడిగా అతడి తదనంతరం మీకు హక్కు ఉంటుంది. కాని మీ తాతగారు స్వార్జితం అంటున్నారు. కావున అతడి స్వార్జితం అతను ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చు. ఎవరినీ సంప్రదించకుండా అమ్ముకునే హక్కు అతనికి ఉంటుంది.

సాదా కాగితం మీద రాసిన అమ్మకం దస్తావేజును ఎం.ఆర్.ఓ ఆఫీసులో ఆర్.ఓ.ఆర్ ద్వారాగాని, లేదా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసునందు ఆర్‌డిఓ వద్ద వాలిడేషన్‌తో (అంటే రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఎంత డబ్బులు కట్టవలసి ఉంటుందో అంత డబ్బును కొంత అపరాధ రుసుముతో కట్టించుకుంటారు) వారు రిజిస్ట్రేషన్ చేయవచ్చు.

మీ తాతగారు 84లో అమ్మినట్లయితే అతడికి స్వాధీనపరచకుండా ఉంటే ఆ పత్రం రద్దుగావించవలసినది. మీరు ఆ రోజుల్లోనే·కోర్టుకెళ్ళవలసి ఉండేది.

ఆర్ఓఆర్ అనగా రికార్డ్ ఆఫ్ రైట్స్ హక్కు పత్రాలు.

సాధారణంగా గ్రామాల్లో రైతులు సాదా దస్తా వేజుల్లో రాయించుకుని పట్టా మార్పిడి చేసుకోలేని సందర్భంలో సాదా కాగితాలతోనే రైతు పాసు పట్టా బుక్కులు ఇవ్వడం జరుగుతుంది. అమ్మిన రైతుకు నోటీసు ఇచ్చి అతడికి ఏమి అభ్యంతరాలు లేని యెడల అట్టి పత్రం ఆధారంగా పాసు బుక్కు ఇస్తారు. పాసు బుక్ ఇచ్చారంటే అతడు సర్వహక్కులతో యాజమాన్యం కలిగి ఉన్నాడని అర్థం.



జి. ఎల్. నరసింహారావు
హైకోర్టున్యాయవాది, 9848994240

లింకు డాక్యుమెంట్ అనగా: మీ తాతగారు ఆ పొలాన్ని ఎవరి వద్దనైనా కొన్నట్లయితే... తర్వాత దానిని మీ తాతగారు అమ్మినప్పుడు ఆ కొత్తగా వచ్చిన వ్యక్తికి మీ తాతగారు కొన్న పత్రం 'లింక్ డాక్యుమెంట్' అవుతుంది.

డిక్రీ అనగా: కోర్టులో వాజ్యం వేసిన వ్యక్తి గెలిచాడనుకోండి. ఆ గెలిచిన కోర్టు తీర్పు ద్వారా వాజ్యం నడిపిన వ్యక్తికి కోర్టు ఇచ్చిన రిలీఫ్ (ఆజ్ఞాపత్రం)ని డిక్రీ అంటారు.

ఆ డిక్రీలో ఉన్న అందరు ఆ డిక్రీకి/ తీర్పుకు బద్దులుగా ఉండాల్సి ఉంటుంది. లేదా హై కోర్టుకు అప్పీలు చేసుకోవలసి ఉంటుంది.

ఇంజక్షన్ అనగా: ఒకరి ఆధీనంలో ఉన్న ఆస్తిపై ఎటువంటి హక్కులు, పత్రాలు లేని వ్యక్తి వచ్చి దురాక్రమణ గావించుచున్నాడనే విషయం కోర్టు పరిశీలించి ఎవరి అనుభవంలో ఉంటే వారి పరంగా ఇంజక్షన్ ఇస్తుంది. ప్రతివాదులను అటు రాకుండా నిరోధిస్తుంది.

స్వార్జితం అయితే ఎవరికైనా అమ్ముకోవచ్చు. అమ్మకపు పత్రాలు సరిగా లేవనే విషయంలో మీరు మూడు సంవత్సరాల లోపుగా కోర్టునాశ్రయించవచ్చు. అక్రమంగా ఏమైనా తప్పుడు విధానంతో రిజిస్ట్రేషన్ చేయించినట్లయితే సివిల్ కోర్టులో దావా వేసుకోవచ్చు. ఆర్.ఓ.ఆర్ రిజిస్ట్రేషన్ కింద ఎం.ఆర్.ఓ చేసిన యెడల ఆర్‌డిఓ వద్ద అప్పీలు చేసుకోవచ్చు.

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం: 9390044031

చెయ్యి వణుకుతోంది....



నాకు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 70 శాతం మార్కులు వచ్చాయి. ఇప్పుడు ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాను. ఎందుకో ఏంటో తెలియదు కానీ... నా చేయి వణుకుతోంది. సార్ చెప్పింది సరిగ్గా రాయలేకపోతున్నాను. ఇలా అయితే నేను ఇంటర్‌మీడియట్ ఫెయిల్ అవుతానేమోనన్న భయం వెంటాడుతోంది. ఏమైనా సలహా చెప్పండి.

రాజ్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్.

మీరు 'రైటర్స్ క్రాంప్' అనే సమస్యతో బాధపడుతున్నారు. బాగా చదవాలనే తపన అధికమైనప్పుడు పరీక్షలు సరిగ్గా రాయలేనేమో అన్న టెన్షన్, వత్తిడి ఏర్పడుతుంది. ఈ ఒత్తిడి తీవ్రంగా ఉన్నప్పుడు మనం ఏదైతే చేయాలనుకున్నామో అది చేయలేకపోవడం జరుగుతుంది. ఒత్తిడి మోతాదు మించితే మనిషి ఉనికికే శత్రువుగా మారిపోతుంది. ఒత్తడి మీ చేతిపై పడటం వల్ల మీరు సరిగ్గా రాయలేకపోతున్నారు. మీరు ఎన్నో సవాళ్లను అవలీలగా అధిగమించి ఉంటారు. సమస్యను పరిష్కరించగల నేర్పు, ఆత్మబలం మీలో పుష్కలంగా ఉన్నాయి. మీరు పాజిటివ్‌గా, వాస్తవానికి దగ్గరగా ఆలోచించండి. మీ గత జీవితంలో మీరు బాగా రాసిన సంఘటనలను గుర్తుకు తెచ్చుకోండి. మీరు సాధించిన విజయాలను ఎప్పడూ తలచుకుంటూ ఉండండి. చక్కటి తిండి, నిద్ర మిమ్మల్ని ప్రశాంతంగా ఉంచుతాయి. రిలాక్సేషన్, యోగా, మెడిటేషన్ చేయండి. చక్కటి మ్యూజిక్ వినండి. అవసరమైతే కౌన్సిలింగ్ సైకాలజిస్టును కలవండి.

చిన్న వయసులోనే ఇలా అయితే ఎలా!

నా భర్త, నేను ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్నందువల్ల మేం తరచూ పార్టీలకు వెళ్తుంటాం. అయితే యుక్త వయసులో ఉన్న మా అమ్మాయి తన స్నేహితులతో పబ్‌ల చుట్టూ తిరగడం, రాత్రిళ్లు ఇంటికి ఆలస్యంగా రావటం చేస్తోంది. అప్పుడప్పుడు తాగి వస్తోంది. సిగరెట్లు కూడా అలవాటేమో. చిన్న వయసులో ఇలా చేయటం బాధగా ఉంది. మా అమ్మాయిలో మార్పు రావటానికి ఏం చెయ్యాలో చెప్పండి.

చంద్ర, హైదరాబాద్.

పెద్దవాళ్ళు ఏం చేస్తే పిల్లలు కూడా అలాగే చేయటానికి అలవాటు పడతారు. చిన్న వయస్సులో స్నేహాలు, సరదాలు మామూలేగాని వాళ్లేం చేస్తున్నారో గమనిస్తుండాలి. పైగా మీ అలవాట్లను వాళ్ళు అనుసరిస్తారు. ఆధునిక నాగరికత, సంస్కృతి పేరుతో పెద్దలే పిల్లలకు అన్నీ నేర్పుతుంటారు. అందువల్ల ఇప్పట్నుంచే పిల్లలు స్నేహితులతో పార్టీలు, సినిమాలు, షికార్లు, సరదాలు అంటూ సమయాన్ని వృథా చేసుకోకుండా వాళ్ల దృష్టిని మరల్చాలి. సున్నితంగా అన్ని విషయాలూ చెప్పాలి. చదువు మీద మనసు లగ్నం చేసేలా చేయాలి. మీ అమ్మాయికి స్వేచ్ఛ ఇచ్చినట్లే వ్యవహరిస్తూ కొన్ని ఆంక్షలు విధించాలి. మీ అమ్మాయి తప్పక మీరు చెప్పినట్లుగానే విని మార్పు తెచ్చుకుంటుంది.

చీకటంటే భయం

నాకు 18 సంవత్సరాలు. కాలేజీలో చదువుతున్నాను. నాకు చాలా కాలం నుంచి చీకటంటే ఎంతో భయం. చీకట్లో ఒక్కడినే ఉన్నట్లయితే భయంతో పిచ్చెక్కినట్టవుతుంది. నాకున్న భయం గురించి తెలిసిన వారు తేలికగా చూస్తున్నారు. ఈ భయం పోవాలంటే ఏం చేయమంటారు?

విక్రమ్, బేగమ్‌పేట్.

అసాధారణమైన భయం, ఆందోళనకు లోనుకావడాన్ని ఫోబియా అంటారు. మీకున్నది చీకటంటే వున్న ఫోబియా. చిన్న తనం నుంచి ఉన్న ఈ ఫోబియాలు తర్వాత కాలంలో కూడా అలా ఉండిపోవచ్చు. మానసికంగా ధైర్యం కోల్పోవడం ఇందుకు కారణం. లేనిపోని భయాలు, అభద్రతా భావాలతో మానసికాందోళనకు లోనవుతుంటారు. మీరు వెంటనే ఒక సైకాలజిస్టును సంప్రదించండి. దాంతో పాటు మీకు మీరే చేయవలసిన కొన్ని పనులున్నాయి. బ్రీదింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం, మీకు మీరు ఎటువంటి పరిస్థితులలోను భయపడకూడదని ధైర్యం చెప్పకోవడం, చీకట్లో భయపడకుండా ఎక్కువ సేపు గడపడం, మీ భయాందోళనల గురించి విశ్లేషించుకొని ఒక అవగాహనకు రావడం...చేస్తూ వుంటే మంచి ఫలితం కనబడుతుంది.

ENTERED



మిర్చి మసాల

90 వంటకాలు

డి. విజయరావు

వెల: 15/-,

పేజీలు: 40

ప్రతులకు:

విశాలాంధ్ర బుక్ హౌస్

అన్ని బ్రాంచీలు

భారత ముస్లింలపై సిపిఐ

గతం, వర్తమానం, భవిష్యత్

వెల: 18/-, పేజీలు: 100

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజ్ఞాన్ భవన్, 4-1-435,

బ్యాంక్‌స్ట్రీట్, హైదరాబాద్.



ఆద్యంతం సహజంగా సాగే నవల



ఆధునిక వ్యవస్థలో చదువుకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతర దశలో ప్రస్తుతం విద్యావ్యవస్థ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాతో పాటు చదువుకునే వారి సంఖ్య కూడా పెరుగుతున్నది. అందుకు తగ్గట్టుగా విద్యావకాశాలు పెరగడం సంగతేమో కాని, ఉన్న విద్యావ్యవస్థ పెను మార్పులకు లోనవుతోంది. ప్రపంచీకరణ పేరుతో రుద్ద బడుతున్న విధానాలు విద్యను అన్ని వర్గాలకు సమానంగా అందించడంలో విఫలమవు తున్నాయి. విద్యను ప్రయివేటీ కరించడం వల్ల ఈ రంగంలో వాణిజ్య దృష్టి పెరిగింది. సంపాదనకు అవకాశాలు ఎక్కువ ఉన్న చదువుపై అందరూ దృష్టి పెడుతున్నారు. సమాజానికి అవసర మైన విద్యావిధానం కొరవడ డంతో భవిష్యత్తు ఆందోళనకరంగా ఉంది. ఈ పరిణామాలు ఎందరినో ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ సందర్భంలో 'మహోదయం' నవల పాఠకులను ఆలోచనల్లోకి నెడు తుంది. అరవై, డెబ్బై దశకం లోని ప్రభుత్వ పాఠశాలల్లోని పరిస్థితులను ఈ పుస్తకం కళ్ళకు కట్టిస్తుంది.

హైదరాబాదులోని ఒక బాలికల పాఠశాల ఈ నవలకు కేంద్రం. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని 'మీనాక్షి' ఈ నవలలోని ప్రధాన పాత్ర. విద్యాబోధనపై ఆసక్తి, అభిలాష కలిగిన మీనాక్షి తన వృత్తిని ఎంతో పవిత్రంగా భావిస్తుంది. అందరి సహకారంతో తన పాఠశా లలోని బాలికలకు మంచి చదువు అందించడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో ఆమె ఎదుర్కొన్న సమస్యలు, వాటి పరిష్కారాలు చాలా సజీవంగా చిత్రించారు రచయిత్రి సత్తిరాజు రాజ్యలక్ష్మి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల నిర్వహణకు ఆ కాలంలోనే ఎన్ని ఆటంకాలను ఎదుర్కొన్నారో ఈ పుస్తకం వివరిస్తుంది. బాలికల పాఠశాల కావడంతో పోకిరీలు బాలికలకు ఆకాశరామన్న ఉత్తరాలు రాయడం, కొంతమంది ప్రేమలేఖలు వంటివి రాయడం చేస్తుంటారు. విద్యార్థినులకు వచ్చిన లేఖలను ప్రధానోపాధ్యాయురాలు చూసి చదివిన తర్వాతనే ఇచ్చేది. అది నచ్చని వారు ఎవరైనా తమ ఉత్తరాలు ఎందుకు చదువుతున్నారని అడిగితే 'పాఠశాలలో ఉన్నంత వరకూ మీ బాధ్యత నాదే. అంతగా అవసరమైతే మీరు మీ ఇంటి చిరునామాకు ఉత్తరాలు రాయించుకోండి' అని మీనాక్షి సమాధానమిచ్చి వారిస్తుంది. పాఠకులందరూ కూడా మీనాక్షి పాత్రను ఆదర్శంగా భావించేలా మలిచారు రచయిత్రి. చాలా వరకు అప్పటి విలువలు, మానవతా వాద దృక్పథం, హుందాతనం, అందరితో గౌరవంగా ప్రవర్తించడం లాంటివి ఈ నవలలో మనకు కనబడతాయి. ఇప్పటి వేగవంతమైన గజిబిజి గందరగోళ సమాజానికి భిన్నమైన సమాజం, వ్యక్తులు మనకు ఈ నవలలో కనబడతారు.

బాలికలకు సరైన బోధన జరిగేలా చూడడమే కాకుండా ప్రధానోపాధ్యాయురాలిగా టీచర్ల బాగోగుల విషయంలో అవస రమైనంత జోక్యం చేసుకోవడం అవసరమని మీనాక్షి పాత్ర తెలుపు తుంది. రచయిత్రి పరిచయం చది విన వారికి ఈ నవల రచయిత్రి స్వీయ అనుభవాలు అని అన్పి స్తుంది. చాలా సహజంగా సాగిన నవలా రచన పాఠకుడిని ఆపకుండా చదివిస్తుంది. సుమారు ఏభైఏళ్ళ నాటి పరిస్థితులను సజీవంగా చిత్రించిన ఈ నవల ఇప్పటి వారు అందరూ చదవాల్సిందే. ముఖ్యంగా టీచర్లు, అప్పటి పాఠశాల గురించి తెలుసుకోవాలనుకునే వారు తప్పక చదవాల్సిన నవల ఇది.

మహోదయం

రచయిత్రి: సత్తిరాజు రాజ్యలక్ష్మి
పేజీలు: 96, వెల: 35/-
ప్రతులకు: విశాలాంధ్ర బుక్ హౌజ్ అన్ని బ్రాంచీలు.

- వీరప్రసాద్



ఉగ్రవాదం

పూర్వాపరాలు-నిర్మూలన చర్యలు

పాతూరి వెంకటేశ్వరరావు

వెల: 8/-, పేజీలు:31

ప్రతులకు:

విశాలాంధ్ర బుక్ హౌస్,

అన్ని బ్రాంచీలు

పల్లవి

(కవితలు- పాటలు)

రచన: జీవా

వెల:10/-, పేజీలు: 56

ప్రతులకు: జీవా

(గుమ్మడి వెంకటేశ్వరరావు)

ఇం.నెం. 9-3-126/1,

సుభాష్‌నగర్, భద్రాచలం-507 111.





బాప్‌రే...!

బాసూ...ఈ ఫొటోల్లో చూస్తున్నది నిజమేనంటావా!

నో డౌట్ బాసూ! నిజ్జంగా నిజం.

ఇంత క్లియర్‌గా కనిపిస్తున్నా...ఎందుకో ఇంకా నమ్మలేకపోతున్నా.

నిన్ను నమ్మించాలంటే బాసూ! రెండే మార్గాలున్నాయి. ఒకటి ఆ ఫొటోలోని వ్యక్తి నీ ముందు నిలబడి అలా చేసి చూపించాలి. రెండు. నేను అలా చేయాలి. కానీ రెండూ సాధ్యపడవు. ఎందుకంటే నేను మాత్రం అలా చేయలేను. ఇకపోతే అతనెక్కడ వుంటాడో! ఏం చేస్తాడో కూడా మనకు తెలీదు. ఓసారి అనుకోకుండా ఇంటర్నెట్‌లో ఏదో సమాచారం కోసం వెతుకుతుంటే ఇదిగో ఇలా దర్శనమిచ్చాడు మహానుభావుడు. మొదట నేనూ మీకన్నా ఎక్కువగానే ఆశ్చర్యపోయా. చాలాసేపు కళ్లార్పకుండా చూశా. మీరంతా కూడా చూస్తే బావుంటుందనిపించింది. అందుకే...ఇలా...

బానేవుంది. కానీ అసలు అలా చేయడం ఎలా సాధ్యం?

నీకు తెలీనిదేముంది బాసూ! కొంతమంది కొన్ని ప్రత్యేకమైన పనులు చేయగలరు. నాలుకను ముక్కు చివర తాకించడం, చేతి బొటన వేలిని పూర్తిగా వెనక్కి కింద వరకూ వంచడం లాంటివి బాసూ. ఇప్పుడు ఈ ఫొటోల్లో కనిపిస్తున్న పర్సన్ కూడా అలాంటి వాడే.

సందేహమే లేదు బాసూ.

అసలు అతణ్ణి చూస్తే మనలాగే మామూలుగా వున్నాడు. కానీ ఆ మొహాన్ని చూడు మట్టి ముద్దకు మల్లే ఎలా మార్చేస్తున్నాడో. బాప్‌రే!







ENTERED

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఓ కార్డు/పోస్టుకార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ **కలర్‌ఫొటో**ను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : బి. భాగ్య శ్రీ
చదువు : 9వ తరగతి
వయసు: 13 సం॥
స్కూలు : న్యూ టైనిటాట్స్ హై స్కూల్, ఖమ్మం
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు : పుస్తకాలు చదవడం, టీవీ చూడడం
చిరునామా : బి. భాగ్యశ్రీ, డాటరాఫ్: బి. వెంకటేశ్వర్లు, ఇంటి నెం. 11-9-100, లెనిన్ నగర్, ఖమ్మం.

పేరు : బి. సామ్రాట్
చదువు : 5వ తరగతి
స్కూలు : షాలేముస్కూల్, ఖమ్మం
లక్ష్యం: డాక్టరు కావడం
హాబీలు : టీవీ చూడడం, సంగీతం, డాన్స్, ఆటలు ఆడడం
చిరునామా : బి. సామ్రాట్, సన్నాఫ్: బి. వెంకటేశ్వరరావు, ఇంటి నెం. 11-9-100, లెనిన్ నగర్, ఖమ్మం.

పేరు : కొమ్మాలపాటి వీరేంద్ర
చదువు : ఒకటవ తరగతి
వయసు: 8 సం॥
స్కూలు : లిటిల్ స్టార్ కాన్వెంట్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు : ఆటలు ఆడడం, కార్టూన్ చానళ్లు చూడడం
చిరునామా : కె. వీరేంద్ర, సన్నాఫ్: కె. రామయ్య, ఒమ్మెవరం, ప్రకాశం.

పేరు : జె. మైత్రేయి
చదువు : 2వ తరగతి
వయసు: 8 సం॥
స్కూలు : డైసీ ఫ్లవర్ స్కూల్, కర్మన్ ఘాట్
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: డ్రాయింగ్, పుస్తకాలు చదవడం
చిరునామా : జె. మైత్రేయి, డాటరాఫ్: జె. విజయ కుమార్ శర్మ, ఫ్లాట్ నెం. 105, ఆర్. ఆర్. రెసిడెన్స్, కర్మన్‌ఘాట్, సరూర్‌నగర్.

పేరు : భూక్యా ఉమ
చదువు : 4వ తరగతి
వయసు: 9 సం॥
స్కూలు : ఎం.పి.పి.ఎస్. బద్యాతండ
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు : చదవడం, ఆటలు ఆడడం
చిరునామా : బి. ఉమ, డాటరాఫ్: కోట్యా, (ధర్మాతండ), కూసుమంచి, ఖమ్మం.

పేరు : జె. కళ్యాణ్
చదువు : 5 వ తరగతి
వయసు: 9 సం॥
స్కూలు : ఎం.పి.పి.ఎస్, బద్యాతండ
లక్ష్యం: ఎస్.ఐ కావడం
హాబీలు : చదవడం, పనులు చేయడం, బొమ్మలు వేయడం, ఆటలు ఆడడం
చిరునామా : జె. కళ్యాణ్, సన్నాఫ్: జె. రాము, బద్యాతండ, కూసుమంచి, ఖమ్మం.